**నేటి కందం-నేటికి అందం**

అమలిన పీ యన్ బీతో
క్షమతాత్ముడు చంద్రబాబు క్వాంటం హబ్బున్
రమణీయమైన పథమున
నమరావతి లోన నిలిపె నద్భుత గతిలోన్ !!

(ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పీ యన్ బీ తో క్వాంటమ్ ఫైనాన్స్ హబ్ గురించి ఒడంబడిక చేసుకొని అమరావతిలో దానిని ప్రారంభించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పంజాబ్ నేషనల్ బ్యాంక్ ల మధ్య జరిగిన ఒప్పందం వలన ఈ ప్రాజెక్టు ప్రారంభమై రాష్ట్రానికి ఎంతో లాభం చేకూరుస్తుందని అందరూ సంతోషిస్తున్నారు.)

-రాధశ్రీ
సెల్:9494481210



# నేటి నిజం
తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

**చురక**

కావాలని కృత్రిమంగా
కొరతలకు సృష్టిజరిగె
వ్యాపారుల సరుకు ధర
విపరీతంగా పైకి పెరిగె.
అవినీతి మామూళ్లతో
అధికారుల నిఘా తరిగె
ప్రజల నడుం మోయలేక
పడిపోతూ వంక తిరిగె

-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ బుధవారం 29-7-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:278 పేజీలు:6 వెల: రూ.1/-


## అదుపుతప్పి ఇంటిపై పడిన అమర్‌నాథ్ యాత్రికుల బస్సు..
### 39 మందికి తీవ్ర గాయాలు

న్యూఢిల్లీ, జులై 28: అమర్‌నాథ్ యాత్ర నుంచి తిరిగివస్తున్న యాత్రికుల బస్సు ప్రమాదానికి గురైంది. ఓ మూల మలుపు వద్ద అదుపుతప్పి సింధు నది గట్టున ఉన్న ఇంటిపై పడింది. ఈ ఘటనలో 39 మందికి తీవ్ర గాయాలయ్యాయి. జమ్మూకశ్మీర్ లోని గాందర్‌బల్ జిల్లా కంగన్ ప్రాంతం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. కంగన్ సమీపంలో రహదారిపై మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.



బస్సు అదుపుతప్పి ఇంటిపై పడిన సమయంలో ఆ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో వారి ప్రాణాలు దక్కాయి. బస్సు ఇంటి మీద పడటంవల్లే పెనుప్రమాదం తప్పింది. లేదంటే ఫల్టీలు కొడుతూ సింధూ నదిలో పడిపోయేది. దాంతో తీవ్ర ప్రాణ నష్టం సంభవించేది. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టాయి.

గాయపడిన యాత్రికులను చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటన గురించి జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కాగా 3,029 మందితో కొత్త బృందం అమర్‌నాథ్ యాత్రకు బయల్దేరింది. వారంతా మంగళవారం తెల్లవారుజామున జమ్ము నుంచి బయల్దేరారు. జూలై 3న ఈ అమర్‌నాథ్ యాత్ర ప్రారంభంకాగా.. ఆగస్టు 28 వరకు కొనసాగనుంది. సోమవారం నాటికి అమర్‌నాథ్‌లో పూజలు చేసినవారి సంఖ్య 4.22 లక్షల మార్క్‌ను దాటింది.

2024లో అమర్‌నాథ్ సందర్శనకు 5.2 లక్షల మంది భక్తులురాగా.. గత ఏడాది 4.14 లక్షల మంది తరలివచ్చారు. అయితే 2011లో 6.30 లక్షల భక్తులు వచ్చారు. ఇప్పటివరకు అదే ఆల్‌టైమ్ రికార్డుగా ఉంది.

## దేశ రాజధాని ఢిల్లీలో కుంభవృష్టి.. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్



న్యూ ఢిల్లీ, జులై 28: దేశ రాజధాని ఢిల్లీ లో కుండపోత వర్షం కురుస్తోంది. ఎగతెగకుండా కురుస్తున్న వర్షంతో ఢిల్లీ రహదారులు జలమయమయ్యాయి. పలుచోట్ల రోడ్లు నదులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు తటాకాలుగా మారాయి. రోడ్లపై నీరు నిలువడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

రోడ్లపై వాన నీళ్లు నిలువడంతో పలు కూడళ్లలో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దాంతో ఉద్యోగాలకు వెళ్లేవాళ్లు, కూలీలు, కార్మికులు, స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఇదిలావుంటే ఇప్పటికే ఢిల్లీ వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీచేశారు. రోజంతా వర్షం కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## తెలంగాణలో టీవీ అవార్డులపై మంత్రి కోమటిరెడ్డి కీలక భేటీ



హైదరాబాద్, జులై 28: తెలంగాణలో టీవీ అవార్డులకు శ్రీకారం చుట్టేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష నిర్వహించారు. అవార్డులకు పేరు, లోగో, కేటగిరీలకు సంబంధించిన అంశాలపై టెలివిజన్ అవార్డు కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. అవార్డులకు ప్రత్యేక లోగో, పేరు, వివిధ కేటగిరీల రూపకల్పనపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ ఆత్మను ప్రతిబింబించేలా అవార్డుల పేరు, లోగో ఉండాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం టెలివిజన్ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు.

టీవీ అవార్డులకు మాజీ ప్రధాని వీవీ నరసింహారావు పేరును పరిశీలిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అవార్డుల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలను త్వరగా సిద్ధం చేయాలని టెలివిజన్ అవార్డు కమిటీకి మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు.

## పేపర్ లీక్‌లు అరికట్టేందుకే బిల్లు - కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జులై 28: పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు.

దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్ఆర్‌బీ పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో ఔం ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. కానీ ఈ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పైపై మెరుగుల కోసమే ఈ బిల్లును తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాయి.

## హైడ్రా అధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ ప్రభుత్వానికి ఉంది: సీఎం రేవంత్

న్యూఢిల్లీ, జులై 28: హైడ్రా పనులు కొనసాగించి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కబ్జా కోర్లు హైడ్రా వద్దంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. కబ్జాలు చేస్తే బడా బాబులైనా, పేదలైనా ఊరుకోమని స్పష్టం చేశారు. గండిపేట బతుకమ్మ కుంటలను ఆక్రమించింది పేదలా? పెద్దలా? అని విపక్షాలను ఆయన ప్రశ్నించారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? పెద్దలదా? అని వారిని నిలదీశారు.

హైడ్రా తాము తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణగా సీఎం అభివర్ణించారు. హైడ్రాకు ఉన్నతాధికారిగా ఎవరిని నియమించాలనే విచక్షణ తమ ప్రభుత్వానికి ఉందని కుండబద్దలు కొట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్‌పైన 400 పైగా కోర్టు ధిక్కరణ కేసులున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

దురుద్దేశంతోనే కేసులు వేసి కోర్టును తప్పుదోవ పట్టించారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కోర్టు తీర్పుని పరిశీలించి.. ఆ తర్వాత తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. హైడ్రా కార్యాచరణ పైన తమకు పూర్తి స్పష్టత ఉందని అన్నారు. కబ్జాకోరులకు సహకరించొద్దంటూ మీడియాకు సూచించారు. డబ్బులు పెట్టి సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

లోతుకుంట భూముల కేసు విచారణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ పైవిధంగా స్పందించారు.




## ఝార్ఖండ్‌లో 16 మంది మావోయిస్టుల లొంగబాటు

న్యూఢిల్లీ, జులై 28:ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగలింది. ఐదుగురు మహిళలతో సహా 16 మంది మావోయి స్టులు మంగళవారం ఝార్ఖండ్ రాజధాని రాంచీలో పోలీసుల ఎదుట లొంగిపో యారు. పలు ఆయుధాలను అప్పగించారు. అందులో రెండు ఏకే-47 రైఫిల్స్ ఉన్నాయి. లొంగిపోయిన వారిలో ఆరుగురిపై మొత్తం రూ. 39 లక్షల రివార్డు ఉందని సీనియర్ అధికారి తెలిపారు. లొంగిపోయిన వారిలో సంతోష్ మహతో అలియాస్ వాసుదేవ్ కూడా ఉన్నారని, ఇతనిపై 128 కేసులు నమోదై ఉన్నాయని మరియు రూ. 15 లక్షల రివార్డు ఉందని ఆయన పేర్కొన్నారు.

వీరిలో ఐదుగురు మహిళా సభ్యులు కూడా ఉన్నారు. నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) ప్రాంతీయ కమిటీ సభ్యుడైన సంతోష్ మహతో లొంగిపోవడం జార్ఖండ్ పోలీసులకు ఒక గొప్ప విజయమని జార్ఖండ్ డీజీపీ తదాష మిశ్రా పేర్కొన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 128 కేసుల్లో సంతోష్ నిందితుడిగా ఉన్నాడు. లొంగిపోయిన మవోస్టులందరికి చట్టపరంగా పునరావాసం కల్పిస్తామన్నారు. రాష్ట్రాన్ని నేరరహితంగా మార్చేందుకు జార్ఖండ్ పోలీసులు నిబద్ధతతో పని చేస్తున్నారని డీజీపీ తెలిపారు.

## జపాన్‌ను కుదిపేసిన మరో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు జారీ..

న్యూఢిల్లీ, జులై 28:జపాన్‌ను భారీ భూకంపం మరోసారి కుదిపేసింది. 7.1 తీవ్రతతో భూ ప్రకంపనలు సంభవించడంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. జపాన్‌లోని దక్షిణ కుమామోటో ప్రిఫెక్చర్‌లో ఇవాళ (మంగళవారం) 7.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని జపాన్ వాతావరణ సంస్థ (జేఎంఏ) తెలిపింది. భూకంపం తర్వాత సముద్రంలో 3.28 అడుగుల ఎత్తైన అలలు వచ్చే అవకాశం ఉందంటూ జేఎంఏ సునామీ హెచ్చరికలు జారీ చేసింది.

మరోవైపు, దక్షిణ క్యుషు ద్వీపంలోని కుమామోటో, నాగసాకి, కగోషిమా, ఫుక్యోకా, సాగా, ఓయిటా, మియాజాకి ప్రిఫెక్చర్‌లకు జపాన్ ప్రభుత్వం అత్యవసర భూకంప హెచ్చరికలను జారీ చేసింది. భూకంపం కారణంగా తమ హై-స్పీడ్ షింకన్సెన్ రైళ్లతో సహా పలు సర్వీసులను నిలిపివేసినట్లు రైల్ ఆపరేటర్ జేఆర్ క్యుషు తెలిపింది. అలాగే భూకంపం వల్ల సెందై, జెన్‌కై అణు విద్యుత్ కేంద్రాలకు ఎలాంటి ముప్పు వాటిల్లలేదని క్యుషు ఎలక్ట్రిక్ పవర్ వెల్లడించింది. కాగా, భారీ భూకంపంతో ఒక్కసారిగా ఇళ్లన్నీ కదిలిపోయాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. పలువురు ఇళ్ల నుంచి పరుగులు తీశారు.

ప్రపంచంలోనే అత్యధికంగా భూకంపాలు సంభవించే దేశాల్లో జపాన్ ఒకటి. ఇక్కడ సగటున ప్రతి ఐదు నిమిషాలకు ఓ భూ ప్రకంపన సంభవిస్తుంటుంది. జపాన్ దేశం రింగ్ ఆఫ్ ఫైర్ వెంబడి ఉండటంతో ఇక్కడ తరచుగా భూకంపాలు వస్తుంటాయి. ప్రపంచవ్యాప్తంగా 6.0 లేదా అంతకంటే ఎక్కువ తీవ్రతతో సంభవించే భూకంపాల్లో సుమారు 20 శాతం ఈ దేశంలోనే నమోదవుతుంటాయి.

## ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కోవడంలో 'రైతునేస్తం' కీలక పాత్ర: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్, జులై 28: రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు(మంగళవారం) రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు.

ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తల సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందని ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన మహిళ మృతి

హైదరాబాద్, జులై 28:అమెరికాలో రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన మహిళ మృతి చెందింది. న్యూజెర్సీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లికి చెందిన శ్రీపాతి దీపారెడ్డి (44) భర్త రామకృష్ణారెడ్డితో కలిసి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తూ అమెరికాలోని న్యూజెర్సీలో స్థిరపడ్డారు. కారులో వెళ్తూ న్యూజెర్సీలో సిగ్నల్ వద్ద ఆగగా మరో కారు వచ్చి ఢీకొట్టడంతో దీపారెడ్డి అక్కడికక్కడే మృతి చెందింది.

## చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిది
### ముడుమాల్ నిలువురాళ్ల ఏకో టూరిజం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

నారాయణపేట, జులై 28: నారాయణపేట జిల్లా చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ముడుమాల్ గ్రామంలో ఉన్న చారిత్రక నిలువురాళ్ల ఎకో టూరిజం పార్కు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిలువురాళ్ల పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు.

ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ముడుమాల్ నిలువురాళ్ల పార్కుకు మరింత గుర్తింపు లభించడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరిగి స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు

ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని, యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. యునెస్కో శాశ్వత గుర్తింపు కొరకు కొన్ని సూచనలు ఇచ్చారని వాటిని పాటించి గుర్తింపు పొందేలా కృషి చేయాలన్నారు. ఇదివరకే మంత్రి వాకిటి శ్రీహరి గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇందుకు తగిన వసతులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లాలోని 400 పాఠశాలల హెడ్మాస్టర్లకు శిక్షణ ఇచ్చి దాదాపు 60 వేల మంది విద్యార్థులు మూడుమాల్ నిలువు రాళ్ళను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే 20 మంది టూరిస్ట్ గైడ్లను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు తగిన మ్యాప్ తయారు చేయాలన్నారు. ప్రజలు భాగస్వాములై ఇక్కడి విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేలా అవగాహన కల్పించుకోవాలన్నారు.

శాస్త్ర విజ్ఞానం రాకముందే 3 వేల సంవత్సరాల క్రితం నిలువురాళ్ల రూపంలో నక్షత్ర మండలాన్ని ఆనాడే రూపొందించారని తెలిపారు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో విశిష్టతను చాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్ మణికొండ, అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి, సర్పంచ్ బాలరాజు, నర్సప్ప, తమ్మప్ప, వెంకటేశ్,అధికారులు రషీద్, వెంకటేశ్ శెట్టి, తహసీల్దార్,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం: మంత్రి కందుల దుర్గేష్

అమరావతి, జులై 28: డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజవరం (పేరవరం)లోని శ్రీ వశిష్ట గౌతమి పిరమిడ్ ధ్యాన మహాక్షేత్రంలో నిర్వహించిన గురుపౌర్ణమి మహోత్సవాల్లో రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవనానికి యోగా, ధ్యానం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగా, ధ్యానాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. ప్రకృతి ఒడిలో ఆధ్యాత్మి కతను, ధ్యానాన్ని ప్రజలకు చేరువ చేస్తున్న ధ్యాన కేంద్రం నిర్వాహకులను ఆయన అభినందించారు.

కోనసీమలోని ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను అనుసంధానం చేస్తూ "కోనసీమ టూరిజం సర్క్యూట్" అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రాజవరం పిరమిడ్ ధ్యాన కేంద్రం, గోదావరి తీర అందాలు, వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి ఆలయం, వాటర్ స్పోర్ట్స్ వంటి ప్రాంతాలను కలిపి సమగ్ర పర్యాటక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు.

# వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే !

## (29 జూలై "గురు పౌర్ణమి" సందర్భంగా)

"మహా గురువు"గా పరిగణించబడుతున్న వ్యాస మహర్షి జన్మదినం సందర్భంగా హిందూ సమాజం ఘనంగా నిర్వహించుకునే పర్వదినంగా 29 జూలై 2026 రోజున "గురు పూర్ణిమ" లేదా "వ్యాస పూజ"గా పేరుగాంచింది. "గురువులకే గురువు"గా వ్యాస మహర్షిని గుర్తిస్తారు. అజ్ఞానపు చీకట్లను తొలగించి జ్ఞాన వెలుగుల వైపు నడిపించే శక్తి వ్యాస పూర్ణిమకు ఉందని భావిస్తారు. మన చుట్టు ముసురుకున్న బంధాలు, బంధుత్వాలు, అధికార దాహాలు, ఈర్ష్య అసూయలు, అహంకారాలు, పరస్త్రీ వ్యామోహాలు, దుష్ట సాంగత్యాలు లాంటివి మనల్ని అంధులను చేస్తున్నాయి. వీటిని తరిమికొట్టే శక్తి అక్షర జ్ఞానానికి ఉందని రుజువు చేసిన మహాజ్ఞాని వేద వ్యాసుడు. బౌద్ధ పురాణాల ప్రకారం, గౌతమ బుద్ధుడు తన మొదటి ఏడుగురు శిష్యులకు తన తొలి ఉపన్యాసం ఇచ్చిన రోజుగా కూడా బౌద్ధ మతస్థులు గురు పూర్ణిమను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఇదే గురు పౌర్ణమి రోజున సాయిబాబాను కూడా పూజించడం జరుగుతోంది. గురు పూర్ణిమ పర్వదినం రోజున ప్రత్యేక పూజలు చేయడం, పాటలు–శ్లోకాలు పఠనాలు జరపడం, పువ్వులు–బహుమతులు సమర్పించడం, ప్రసాదాలు పంపిణీ చేయడం లాంటివి సాంప్రదాయంగా మారాయి. భారతీయ సాంప్రదాయాల ప్రకారం, గురువు, శిష్యుల మధ్య పవిత్ర బంధాన్ని "గురు–శిష్య పరంపర"గా అభివర్ణిస్తారు. జైన మతస్థులు తమ తొలి శిష్యుడు గౌతమ స్వామికి గురువుగా మారిన భగవాన్ మహావీరుడిని గురు పూర్ణిమ రోజున పూజిస్తారు.

### గురు పూర్ణిమి విశేషాలు:

నేడు మన విద్యాలయాల్లో నిర్వహించుకునే ఉపాధ్యాయ దినోత్సవం కేవలం అకడమిక్ సంబంధాన్ని కలిగి ఉంటున్నది. గురు పూర్ణిమ మాత్రం ఆధ్యాత్మిక – విద్యాగురువులకు అంకితం చేయబడుతున్నది. "గురు" అనే సంస్కృత పదంలోని 'గు' అనగా "చీకటి" అని, 'రు' అనగా "తొలగించుట "అని అర్థం వస్తుంది. అజ్ఞానం అనే చీకట్లను తొలగిస్తూ జ్ఞానమనే వెలుగులను నింపు మానుభావుడిగా గురువును కీర్తిస్తున్నాం. హిందూ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం, ఆషాఢ మాసంలోని పౌర్ణమి రోజున గురు పూర్ణిమ నిర్వహించుకుంటున్నాం. ఈ రోజున "పాద పూజ" పేరున గురువుల పాదారాధన చేస్తారు. గురు పూర్ణిమ రోజున తమ జీవితాలకు మార్గ నిర్దేశనం చేసిన గురువులను సత్కరించుకోవడం, వారి ఆశీస్సులు పొందడం జరుగుతుంది. ప్రపంచ మానవాళికి కూడా గురువుగా వ్యాస భగవానుడిని గుర్తిస్తారు. వేద కాలం నాటి సంస్కృతిని నాలుగు వేదాల్లో సంకల్పం చేసిన కారణంగా అతడిని వేద వ్యాసుడు అని కూడా పిలుస్తున్నాం. ఇతిహాసంగా పిలువబడుతున్న మహాబారతాన్ని (భగవద్గీతను కూడా) రచించిన మహా గురువుగా వ్యాస మహర్షిని దేవుడి రూపంగా గుర్తిస్తున్నాం. రామలక్ష్మణులు – విశ్వామిత్రుడు, ద్రోణుడు – అర్జునుడు, పరశురాముడు – భీష్ముడు వంటి గురు శిష్యులు మన హిందూ సాంప్రదాయంలో పూజ్యనీయులుగా కనిపిస్తున్నారు.

### వేద వ్యాసుడు:

మహాభారత ఇతిహాసం, అష్టాదశ పురాణాలు, వేదాంత బ్రహ్మ సూత్రాల రచయితగా వ్యాస మహర్షికి పేరుంది. ద్వాపర యుగం చివరలో పరాశర మహర్షి, సత్యవతిలకు వ్యాసుడు జన్మిస్తాడు. యమునా నది ఒడ్డున ద్వీపంలో జన్మించడంతో ఆయనను ద్వైపాయనుడిగా కూడా పిలుస్తున్నాం. వ్యాసుడు జన్మించిన వెంటనే తల్లి అనుమతి తీసుకొని తపోవనానికి వెళ్ళి "అఖండ తపస్సు"ను ఆచరిస్తూ, వేదాలను అధ్యయనం చేసి, జ్ఞానాన్ని పొందుతాడు. వేదాలను ఋ?గ్వేదం, సామవేదం, యజుర్వేదం, అధర్వ వేదం అను నాలుగు భాగాలుగా విభజించడంతో వేద వ్యాసుడిగా పిలువబడుతున్నాడు. వైశంపాయనుడిగా కూడా పిలువబడే వ్యాస మహర్షి కృష్ణుడి వలె నల్లటి రంగును కలిగి ఉండడం విశేషం. భారతం విలువల విజ్ఞాన గని. ప్రపంచ మానవాళికి అందిన జీవనవిధానం, అష్టాదశ అధ్యాయాల భగవద్గీత అపూర్వ సర్వస్వం.

విష్ణువు పాక్షిక అవతారంగా "వ్యాసాయ విష్ణురూపాయ" అని కొనియాడడం కూడా జరుగుతోంది. సామాన్యులకు సహితం అర్థం అయ్యే విధంగా శ్రీమద్భాగవతాన్ని మనకు అందించిన రుషి వ్యాస భగవానుడు. జీవనయానంలో సమస్యలు చుట్టుముట్టినపుడు గూగుల్ సెర్చ్ చేయాల్సిన పని లేదని, భారతాన్ని తిరిగేస్తే సరిపోతుందని తెలుసుకుందాం . చిరంజీవుల్లో ఒకడిగా భావించు వ్యాసుడు ఇప్పటికీ జీవించి ఉన్నట్లు భావిస్తూ, వారి బోధనలను ఆకళింపు చేసుకుంటూ చీకటిని చిదిమేస్తూ వెలుతురు వైపు వడివడిగా అడుగులు వేద్దాం. భారతాన్ని "జీవన వాచకం" అని గుర్తిద్దాం. మన అంతరాత్మ సాక్షిగా మంచి చెడుల మధ్య పోరులో మంచిని గెలిపించడమే వ్యాస మహర్షికి మనం సమర్పించే అమూల్యమైన గురుదక్షిణ అని తెలుసుకుందాం.



–మధుపాళీ
9949700037

# లే లో యోగా వెల్‌నెస్ ఇన్ స్ట్రక్టర్ సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించిన ఎండీఎన్ఐవై, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోవా-రిగ్పా

న్యూఢిల్లీ, జులై 28:లే లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోవా–రిగ్పా (ఎన్ఐఎస్ఆర్)లో మూడు నెలల (400 గంటల) యోగా వెల్‌నెస్ ఇన్ స్ట్రక్టర్ సర్టిఫికేట్ కోర్సు ప్రారంభమైంది. ఎండీఎన్ఐవై మార్గదర్శకాలకు అనుగుణంగా న్యూఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా (ఎండీఎన్ఐవై), లే లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోవా–రిగ్పా సంయుక్తంగా ఈ కోర్సును నిర్వహిస్తున్నాయి.

ప్రధానమంత్రి యోగా అవార్డు గ్రహీత, మహాబోధి ఇంటర్నేషనల్ మెడిటేషన్ సెంటర్ (ఎంఐఎంసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు గౌరవ భిక్కు సంఘసేన చేతుల మీదుగా ఈ కోర్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూటీ లద్దాఖ్ ఆయుష్, ఆరోగ్య, వైద్య విద్య శాఖ డైరెక్టర్ డాక్టర్ తాషి థిన్లాస్ హాజరయ్యారు. ప్రారంభ సదస్సుకు లే లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోవా–రిగ్పా (ఎన్ఐఎస్ఆర్) డైరెక్టర్ డాక్టర్ పద్మ గుర్మెట్ అధ్యక్షత వహించారు.

లద్దాఖ్ లో మొదటిసారిగా నిర్వహించిన యోగా వెల్‌నెస్ సర్టిఫికెట్ కోర్సులో చేరిన అభ్యర్థులను డాక్టర్ పద్మ గుర్మెట్ అభినందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలోని సిద్ధాంత, ఆచరణాత్మక అంశాల్లో క్రియాశీలకంగా పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. లద్దాఖ్ ప్రజల క్షేమం కోసం యోగా, ధ్యానాన్ని ప్రోత్సహించటంలో గౌరవ భిక్కు సంఘసేన చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజహితానికి సంప్రదాయ ఆరోగ్య వ్యవస్థలను, విధానాలను ప్రోత్సహించేందుకు ఎన్ఐఎస్ఆర్ నిబద్ధతను తెలియజేశారు.

యోగ విద్య ద్వారా సమగ్ర ఆరోగ్య సంరక్షణను, సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోవా–రిగ్పా చేస్తున్న కృషిని డాక్టర్ తాషి థిన్లాస్ అభినందించారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని, సంక్షేమాన్ని సాధించేందుకు ఆధునిక వైద్యం, సంప్రదాయ వైద్యం, యోగా అనుసంధానానికి పెరుగుతున్న ప్రాముఖ్యతను స్పష్టం చేశారు. కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్ లో యోగా నిపుణుల పరిధిని, ఆరోగ్య రంగంలో యోగాను చేర్చే ప్రణాళికను కూడా ఆయన వివరించారు.

గౌరవ భిక్కు సంఘసేన మాట్లాడుతూ.. శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను, ఆధ్యాత్మిక సంక్షేమాన్ని పెంపొందించే జీవన విధానంగా యోగాను అభివర్ణించారు. వ్యక్తిగత వికాసంతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడేలా యోగాను నిబద్ధతతో, అంకితభావంతో స్వీకరించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. యోగా, ధ్యానం ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని చెబుతూ.. కోర్సు సమయంలో ధ్యానం కోసం మహాబోధి మెడిటేషన్ సెంటర్‌ను సందర్శించాల్సిందిగా విద్యార్థులను, అధ్యాపకులను ఆహ్వానించారు.

విద్యార్థులకు ప్రోగ్రాం షెడ్యూల్, కోర్సు మార్గదర్శకాల గురించి కోర్సు కో–ఆర్డినేటర్ శ్రీ గోపాల్ శర్మ విద్యార్థులకు వివరించారు. మూడు నెలల యోగా వెల్‌నెస్ ఇన్ స్ట్రక్టర్ సర్టిఫికేట్ కోర్సు లాంఛనంగా ప్రారంభమైనట్లు కొత్తగా చేరిన అభ్యర్థులకు చెబుతూ.. కుమారి డోల్మా త్సెరింగ్ ధన్యవాదాలు తెలపటంతో ప్రారంభ కార్యక్రమం ముగిసింది.

# ఎల్‌నినో ఎఫెక్ట్‌పై అప్రమత్తం కావాలి..

## ఎల్‌నినో ప్రభావంతో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి



ఆదిలాబాద్, జులై 27:ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు పరిస్థితులను అంచనా వేసుకుని వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు.

మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు తగ్గిన నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సాగునీటి సౌకర్యాలు, సాంకేతిక సలహాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని రైతులు గమనించి వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన పంటలనే సాగు చేయాలని కోరారు. ముఖ్యంగా గణపురం మండల రైతులు వరి నాట్ల విషయంలో తొందరపడవద్దని, ఘనపవ సముద్రం చెరువులో తగినంత నీరు లేకపోవడంతో పరిస్థితులను అంచనా వేసుకుని నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తూ వ్యవసాయ అధికారుల సలహాలు పాటిస్తే అధిక దిగుబడులతో పాటు మంచి లాభాలు పొందవచ్చని తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, సొసైటీ ఛైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, తహసీల్దార్ అడ్లూరి రాజేశ్వర్ రావు, ఎంపీడీవో భాస్కర్, మండల వ్యవసాయ అధికారి దేశబోయిన ఐలయ్య, నాయకులు తాళ్లపెల్లి భాస్కర్ రావు, చోటే మియా, వడ్లకొండ నారాయణ గౌడ్, బత్తిని శివశంకర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# బొగ్గు గ్యాసిఫికేషన్, స్వచ్ఛమైన బొగ్గు సాంకేతికతలకు ప్రోత్సాహం

న్యూఢిల్లీ, జులై 28:నేషనల్ కోల్ గ్యాసిఫికేషన్ మిషన్, 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రోజు వరకు సుమారు 22.6 మిలియన్ టన్నుల వార్షిక బొగ్గు గ్యాసిఫికేషన్ సామర్థ్యం కార్యరూపం లేదా అమలు దశలో ఉంది, అందులో:

జిందాల్ స్టీల్ లిమిటెడ్ (జేఎస్ఎల్): సుమారు 8 మిలియన్ టన్నుల వార్షిక (ఎంటీపీఏ) బొగ్గు గ్యాసిఫికేషన్ సామర్థ్యం కలిగి ఉంది. (నిర్వహణలో ఉంది).

తాల్చేర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (టీఎఫ్ఎల్): సుమారు 2.6 ఎంటీపీఏ బొగ్గు గ్యాసిఫికేషన్ సామర్థ్యం కలిగి ఉంది (ప్రస్తుతం అమలు దశలో ఉంది).

24.01.2024న ప్రకటించిన రూ. 8,500 కోట్ల ఆర్థిక ప్రోత్సాహక పథకం కింద 8 ప్రాజెక్టులు: సుమారు 12 మిలియన్ టన్నుల ఎంటీపీఏ బొగ్గు గ్యాసిఫికేషన్ సామర్థ్యం కలిగి ఉన్నాయి (ప్రస్తుతం అమలు దశలో ఉన్నాయి).

ఉపరితల బొగ్గు/లిగ్నైట్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల ప్రోత్సాహం కోసం ప్రభుత్వం 13.05.2026న ఒక పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకానికి రూ. 37,500 కోట్ల ఆర్థిక కేటాయింపు ఉంది. ఈ కొత్త పథకం ద్వారా సుమారు 75 ఎంటీపీఏ బొగ్గును వినియోగించనున్నట్లు అంచనా వేస్తున్నారు. తద్వారా 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ లక్ష్యాన్ని సాధించడంలో గణనీయమైన సహకారం అందించనుంది.

24.01.2024న ఆమోదించిన రూ.8,500 కోట్ల బొగ్గు/లిగ్నైట్ గ్యాసిఫికేషన్ ప్రోత్సాహక పథకం కింద మొత్తం ఎనిమిది బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులకు అనుమతి లభించింది. వీటిలో జిందాల్ స్టీల్ లిమిటెడ్ (కు చెందిన ఒక ప్రాజెక్టు ఆర్థిక అనుమతులు పూర్తి చేసుకుని నిర్మాణ దశలో ఉంది. మొత్తంగా ఐదు ప్రాజెక్టులు భూమి పూజ కార్యక్రమాలను పూర్తి చేసుకుని, వివిధ అనుమతులు పొందడం, అమలు దశల్లో ఉన్నాయి.

బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక, బొగ్గు సరఫరా, విధానపరమైన మద్దతు వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

ఆర్థిక ప్రోత్సాహకాలు: రూ. 8,500 కోట్ల పథకం కింద మూలధన వ్యయంలో 15%, రూ. 37,500 కోట్ల పథకం కింద ప్లాంట్ యంత్రాల అర్హత వ్యయంలో 20% వరకు ఆర్థిక ప్రోత్సాహకం అందిస్తారు.

బొగ్గు లింకేజ్ మద్దతు: బొగ్గు గ్యాసిఫికేషన్‌కు అవసరమైన బొగ్గు లభ్యతను సులభతరం చేసేందుకు, బొగ్గు లింకేజీ వేలం విధానంలో "బొగ్గు గ్యాసిఫికేషన్‌కు దారితీసే సింథటిక్ గ్యాస్ ఉత్పత్తి" అనే కొత్త అనుబంధ రంగాన్ని చేర్చారు. దీనికి విద్యుత్ రంగానికి సమానమైన కనీస ధరను నిర్ణయించారు. బొగ్గు లింకేజీ కాలపరిమితిని కూడా 30 సంవత్సరాలకు పొడిగించారు. ఒక ప్రాజెక్టుకు వేలం ద్వారా కేటాయించిన బొగ్గు గని ఉన్నట్లయితే, ఆ గనికి కేటాయించిన సామర్థ్యానికి మించి కూడా అదనపు బొగ్గు లింకేజీ పొందేందుకు అర్హత కల్పించారు.

విధానపరమైన మద్దతు: గ్యాసిఫికేషన్ కోసం వినియోగించే బొగ్గుపై రెవెన్యూ వాటాలో 50 శాతం రాయితీ అందుబాటులో ఉంది. భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్ (యూసీజీ) కోసం ప్రభుత్వం ఒక విధాన పరిధిని, మార్గదర్శకాలను జారీ చేసింది. యూసీజీ పైలట్ ప్రాజెక్టులను చేపట్టేందుకు మినహాయింపు కూడా కల్పించింది. యూసీజీ కోసం బొగ్గు బ్లాక్‌ల వేలం నిర్వహించిన సందర్భంలో, భూగర్భ బొగ్గు తవ్వకాలకు వర్తించే 4 శాతం కనీస ధరను 2 శాతానికి తగ్గించారు. అదనపు ముందస్తు చెల్లింపు మినహాయింపుతో పాటు, పనితీరు సంబంధిత బ్యాంకు హామీపై 50 శాతం రాయితీని అందించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

భారత బ్రిక్స్ అధ్యక్ష కాలంలో, బొగ్గు మంత్రిత్వ శాఖ 24.06.2026న స్వచ్ఛమైన బొగ్గు సాంకేతికతలపై ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది.




# మదనపల్లె ముస్తాబు....




న్యూఢిల్లీ, జులై 27:స్వచ్ఛ భారత్ మిషన్–అర్బన్ 2.0 స్ఫూర్తితో మదనపల్లె మున్సిపాలిటీ పురోగమిస్తోంది. శాస్త్రీయ పద్ధతుల్లో వ్యర్థాల నిర్వహణ, సుస్థిర పద్ధతులతో వనరుల పునరుద్ధరణ ద్వారా.. పట్టణ పారిశుద్ధ్యానికి సరికొత్త రూపునిస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లె పురపాలక సంఘం శాస్త్రీయ, సుస్థిర విధానాలతో పట్టణ పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను బలోపేతం చేస్తోంది. వేగవంతమైన పట్టణీకరణ పరిస్థితులూ, వెలువడుతున్న వ్యర్థాల్లో పెరుగుదల నేపథ్యంలో.. వాటిని ఎదుర్కోవడం కోసం ఒక క్రమబద్ధమైన, సమగ్ర విధానాన్ని ఈ మున్సిపాలిటీ అవలంబించింది. వ్యర్థాలను వేరు చేయడం, శాస్త్రీయంగా వాటి ప్రాసెసింగ్, వనరుల పునరుద్ధరణపై దృష్టి సారిస్తూ.. 'వ్యర్థాల రహిత నగరం (జీరో వేస్ట్ సిటీ)గా మదనపల్లెను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది.

మదనపల్లెలో రోజూ దాదాపు 62 టన్నుల పురపాలక ఘన వ్యర్థాలు వెలువడుతున్నాయి. ఇందులో 25.50 టన్నుల పొడి వ్యర్థాలు, 36 టన్నుల తడి వ్యర్థాలు, 0.50 టన్నుల గృహ సంబంధిత ప్రమాదకర వ్యర్థాలు ఉన్నాయి. సమర్థంగా ఈ వ్యర్థాల నిర్వహణ కోసం.. వ్యర్థాలు వెలువడే చోటే వాటిని వేరుచేసే క్రమబద్ధమైన విధానాన్ని పట్టణమంతటా అమలు చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ – అర్బన్ 2.0 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ... వ్యర్థ పదార్థాలను జీవవిచ్ఛిన్న, జీవ విచ్ఛిన్నం కాని, సృజనాత్మక పునర్వినియోగ వ్యర్థాలుగా వర్గీకరిస్తున్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెసింగుకూ, మెరుగైన పునర్వినియోగ పద్ధతులకూ, పర్యావరణ హిత రీతిలో వ్యర్థాల తొలగింపునకూ ఇది దోహదపడుతోంది.

వికేంద్రీకృత, సుస్థిర పద్ధతుల్లో జీవవిచ్ఛిన్న వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణపై మదనపల్లె పురపాలక సంఘం ప్రధానంగా దృష్టి సారిస్తోంది. భారీగా వ్యర్థాలను వెలువరించే సంస్థలను తమ ప్రాంగణంలోనే కంపోస్టు తయారీ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారు. ప్రజలు కూడా ఇంటి వద్దే కంపోస్టు తయారీనీ, మిద్దె తోటల పెంపకాన్నీ అవలంబిస్తున్నారు. దీంతో తడి వ్యర్థాలను వెలువడే చోటే నిర్వహించేందుకు వీలవు తుంది. ప్రతిరోజూ మున్సిపల్ కంపోస్టు యార్డులో విండ్రో కంపోస్టింగ్ పద్ధతి ద్వారా దాదాపు 15.50 టన్నుల తడి వ్యర్థాలను ప్రాసెస్ చేస్తున్నారు. దీనివల్ల దాదాపు 4.65 టన్నుల ఎరువు తయారవుతుండగా.. పట్టణంలోని పార్కులు, మొక్కల పెంపకం, తోటలకు సంబంధించిన కార్యకలాపాల కోసం దీనిని ఉపయోగిస్తున్నారు. అదనంగా మరో 3 టన్నుల తడి వ్యర్థాల నుంచి వర్మి కంపోస్టింగ్ ద్వారా దాదాపు 1.20 టన్నుల పోషక విలువలతో కూడిన ఎరువును తయారు చేస్తున్నారు. వ్యర్థాల కోసం ఉపయోగించిన గోతుల్ని పూడ్చాల్సిన అవసరం లేకుండా.. వ్యర్థాల సుస్థిర వినియోగాన్నీ ప్రోత్సహిస్తోంది. పట్టణంలో వెలువడే పొడి వ్యర్థాలను.. పునర్వినియోగించదగిన, పునర్వినియోగించలేని రకాలుగా ఇంటి వద్దనే క్రమబద్ధంగా వేరు చేస్తున్నారు. పునర్వినియోగానుకూల పదార్థాలను.. పదార్థ పునరుద్ధరణ కేంద్రానికి (ఎంఆర్ఎఫ్) పంపుతారు. అక్కడ వాటిని ప్రాసెస్ చేసి, వనరుల పునరుద్ధరణ కోసం ఆధీకృత పునర్వినియోగ యూనిట్లకు తరలిస్తారు.

# బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

ఆదిలాబాద్, జులై 27: తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా నష్టపరిహార చెక్కును మంగళవారం కడెం మండలంలోని కొండుకూరు గ్రామానికి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

గత ఏడాది విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన సంఘం రాజేందర్ కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన నష్టపరిహారం మొత్తానికి సంబంధించిన చెక్కులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కడెం శాఖకు మండల విద్యుత్ శాఖ అధికారి ఏఈ ఎం. రాంసింగ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అందజేశారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వుల ప్రకారం, మృతుడు సంఘం రాజేందర్ భార్య సంగం నీరజకు రూ.50 వేల నగదు చెల్లించారు.

అలాగే, రాజేందర్ కుమారుడు మాస్టర్ సంగం యశ్వంత్ పేరుపై రూ.2.25 లక్షలను ఐదేళ్ల కాలపరిమితితో బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. రాజేందర్ కుమార్తె సంగం వీణ్మయికి రూ.2.25 లక్షలు అందజేసినట్లు ఏఈ ఎం. రాంసింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ డీసీసీ ప్రధాన కార్యదర్శి పొద్దుటూరి సతీష్ రెడ్డి, నాయకులు ముస్కు భూమారెడ్డి, తిరుపతి రెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.


# పంచాయతీరాజ్ వ్యవస్థల బలోపేతానికి కేంద్రం చర్యలు

న్యూఢిల్లీ, జులై 28:న్యూఢిల్లీలోని కృషి భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర పంచాయతీరాజ్, మత్స్య, పశు సంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ (లలన్ సింగ్).. ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమం, సమర్థ్ పంచాయతీ వేదికను ప్రారంభించడంతో పాటు పంచాయతీరాజ్ సంస్థల కోసం మోడల్ ఓఎస్ఆర్ (సొంత ఆదాయ వనరుల) నిబంధనలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ కోసం డేటా ఆధారిత పాలన-పంచాయతీ పురోగతి సూచిక (పీఏఐ) విభాగంలో ఈ- గవర్నెన్స్ జాతీయ అవార్డులు 2026 కింద కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖకు లభించిన స్వర్ణ పురస్కార ట్రోఫీ, ప్రశంసా పత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పంచాయతీరాజ్ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్ పీ సింగ్ బఘేల్, మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ... వికసిత్ భారత్ 2047 దార్శనికత నెరవేరడానికి ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమం, సమర్థ్ వేదిక, మోడల్ ఓఎస్ఆర్ నియమాలు కీలక పరిణామంగా పేర్కొన్నారు. ఇవి గ్రామ పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసి, సాంకేతికతతో కూడిన స్వయంసమృద్ధిని అందిస్తాయని తెలిపారు. దేశ ప్రజాస్వామ్య, అభివృద్ధి ప్రయాణంలో పంచాయతీరాజ్ సంస్థలే అత్యంత కీలకమైనవని అన్నారు. డిజిటల్ సాధనాలు, స్థిరమైన ఆదాయ మార్గాల ద్వారా పంచాయతీలను బలోపేతం చేయడం వల్ల గ్రామీణ స్థాయి పాలన మెరుగుపడటంతో పాటు సమగ్ర గ్రామీణాభివృద్ధి వేగవంతమవుతుందని స్పష్టం చేశారు. ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీలు తమ పరిధిలోని స్థానిక ఆస్తులను, అవకాశాలను గురించి, వాటిని నిరంతరం ఆదాయాన్నిచ్చే ప్రాజెక్టులుగా మారుస్తారని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఇక సమర్థ్ పంచాయతీ వేదిక పన్నుల విధింపు, చెల్లింపులు, పంచాయతీ రాబడుల పర్యవేక్షణను చాలా సులభంగా, పారదర్శకంగా మారుస్తుందని తెలిపారు. సొంత ఆదాయ వనరులను (ఓఎస్ఆర్) బలోపేతం చేయడంపై పదహారవ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులకు అనుగుణంగానే ఈ నిర్ణయాలు ఉన్నాయని గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో పారదర్శకతను పెంచడానికి, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పంచాయతీరాజ్ సంస్థలు, ప్రాంతీయ స్థానిక సంస్థల్లో ఎన్నికైన ప్రతినిధులను, కార్యకర్తలను శ్రీ సింగ్ కోరారు.

గ్రామ పంచాయతీలు, బ్లాక్ పంచాయతీలు తమ పరిధిలోని స్థానిక ఆస్తులను, అవకాశాలను గుర్తించి... వాటిని ఆదాయం తెచ్చిపెట్టే ప్రాజెక్టులుగా మార్చుకోవడానికి కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆత్మనిర్భర్ పంచాయత్ కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఈ ప్రాజెక్టుల తయారీకి మంత్రిత్వ శాఖ సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది. తద్వారా అవి స్థిరమైన రాష్ట్ర సామాజిక బాధ్యత (ఓఎస్ఆర్)ను నిర్మించే, బ్యాంకుల నుంచి రుణాలు పొందగల, ఆదాయాన్ని సృష్టించే ప్రాజెక్టులుగా మారతాయి. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు, ఇతర ప్రభుత్వ పథకాల అనుసంధానం, బ్యాంకుల రుణాల ద్వారా ఆర్థిక తోడ్పాటు లభిస్తుంది. నాబార్డ్, హడ్కోలు ఇందులో భాగస్వాములుగా ఉంటాయి. నాలుగేళ్ల కాలంలో మొత్తం 350 ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. మొదటి ఏడాది 50 ప్రాజెక్టులు, మిగిలిన మూడేళ్లలో ప్రతి సంవత్సరం 100 ప్రాజెక్టులు ఉంటాయి. కనీసం రూ. 50 లక్షల సొంత ఆదాయం (ఓఎస్ఆర్) ఉన్న గ్రామ పంచాయతీలు, రూ. 1 కోటి సొంత ఆదాయం ఉన్న బ్లాక్ పంచాయతీలు దరఖాస్తు చేసుకోవచ్చు. పాలకవర్గానికి కనీసం మూడేళ్ల పదవీకాలం మిగిలి ఉండాలి. ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు ఈ ఆదాయ నిబంధనలలో సడలింపు ఉంటుంది. ఇప్పటివరకు 10 రాష్ట్రాల పంచాయతీ ప్రతినిధులకు ఈ కార్యక్రమంపై అవగాహన వర్క్‌షాప్‌లు నిర్వహించారు.

సాంకేతికత ఆధారంగా పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ తీసుకొచ్చిన మొట్టమొదటి డిజిటల్ కార్యక్రమమే సమర్థ్ పంచాయతీ వేదిక. గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరులను (ఓఎస్ఆర్) సమర్థవంతంగా నిర్వహించి, వాటి ఆర్థిక సామర్థ్యాన్ని పెంచడమే ఈ జాతీయ వేదిక ముఖ్య ఉద్దేశం. పన్ను చెల్లింపుదారుల నమోదు, పన్ను నోటీసుల జారీ, ఆన్‌లైన్ చెల్లింపులు, వసూళ్లు, పర్యవేక్షణ వరకు ఓఎన్ఆర్ ప్రక్రియ మొత్తాన్ని డిజిటల్ పద్ధతిలో నిర్వహించడానికి ఇది ఉపయోగపడుతుంది. పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక స్వయం సమృద్ధికి సొంత రాబడిని పెంచాలని పదహారవ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులకు ఈ నూతన వేదిక బలాన్ని చేకూరుస్తుంది. ఇప్పటికే ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు ఇందులో భాగమవ్వగా, 51 లక్షల మందికి పైగా పన్ను చెల్లింపుదారులు నమోదయ్యారు. ఇప్పటివరకు రూ. 95 కోట్ల విలువైన పన్ను డిమాండ్ నోటీసులు జారీ చేసి, రూ. 27 కోట్లకు పైగా వసూలు చేశారు. ప్రస్తుతం మహారాష్ట్ర, మిజోరం, అస్సాం, హర్యానా, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలను కూడా ఈ వేదికలోకి తీసుకునే ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది




## గనుల శాఖ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి శ్రీ కేశవ్ చంద్ర

న్యూఢిల్లీ, జులై 28:కేంద్ర ప్రభుత్వ గనుల శాఖ కార్యదర్శిగా శ్రీ కేశవ్ చంద్ర, ఐఏఎస్ (1995: ఏజీఎమ్‌యూటీ) ఈ రోజు పదవీ బాధ్యతలు స్వీకరించారు.

వెంటనే మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. మంత్రిత్వ శాఖ కీలక కార్యక్రమాలతో పాటు కార్యకలాపాలను ఈ సందర్భంగా సమీక్షించారు.

మంత్రిత్వ శాఖకు చెందిన వివిధ ప్రధాన కార్యక్రమాల గురించి సీనియర్ అధికారులు ఈ సమావేశంలో కార్యదర్శికి తెలియజేశారు. ఖనిజాన్వేషణ, ఖనిజ బ్లాకుల వేలం, ఆ బ్లాకుల నిర్వహణ, కీలక ఖనిజాలు, వ్యూహాత్మక ఖనిజాలు, గనుల తవ్వకం, ఖనిజ రంగానికి సంబంధించిన ఇతర రంగాలను గురించి వారు ఆయనకు వివరించారు.

భారత ఖనిజ రంగాన్ని పటిష్ఠపరచడానికి మంత్రిత్వ శాఖకు చెందిన కీలక కార్యక్రమాలను సమన్వయంతోనూ, ప్రభావవంతంగానూ అమలు చేయడానికి ప్రాధాన్యాన్ని ఇవ్వాలని గనుల శాఖ నూతన కార్యదర్శి స్పష్టం చేశారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

కరీంనగర్, జులై 28: జగిత్యాల పట్టణంలోని పికప్ పాయింట్ సమీపంలోని కాంతిభవన్ చౌరస్తాలో సోమవారం ఉదయం పెను ప్రమాదం తృటిలో తప్పింది. విద్యార్థులతో వెళ్తున్న ఓ ప్రైవేటు పాఠశాల బస్సును రోడ్డు క్రాస్ చేస్తున్న సమయంలో ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొట్టింది. ప్రమాదంలో పాఠశాల బస్సు స్వల్పంగా దెబ్బతినగా, విద్యార్థులెవరూ గాయపడకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు ఘటనాస్థలికి చేరుకుని పిల్లల క్షేమాన్ని తెలుసుకుని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రమాదానికి గల కారణాలపై ట్రాఫిక్ పోలీసులు విచారణ చేపట్టారు. ప్రమాదం కారణంగా కొంతసేపు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా, పోలీసులు పరిస్థితిని చక్కదిద్దారు. ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## నగరంలో ఎక్సైజ్ అధికారుల విస్తృత తనిఖీలు

**-కొత్త బస్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు**
**-బ్యాగ్‌ను తనిఖీ చేయగా 5.210 కేజీల ఎండు గంజాయి లభ్యం**
**-ముగ్గురిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ అధికారులు, 5 సెల్‌ఫోన్స్ స్వాధీనం**
**-ఎక్సైజ్ సీఐ బి. కృష్ణ వెల్లడి**

ఖమ్మం, జులై 27:ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఈఎస్ జానయ్య పర్యవేక్షణలో సోమవారం నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారి వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో 5.210 కేజీల ఎండు గంజాయి లభ్యమయ్యింది. అధికారులు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇదరు ఒడిశా రాష్ట్రానికి చెందిన మహిళలు కాగా, ఒకరు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి. గంజాయిని వారు ఒడిశా నుండి హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. అధికారులు వారి వద్ద ఉన్న 5 సెల్‌ఫోన్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం ముగ్గురిని కోర్టులో హాజరుపరిచారు.

ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ బి. కృష్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి బంగారం లాంటి తమ జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత డ్రగ్స్, గంజాయి లాంటి వ్యసనాలకు దూరంగా ఉండి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. డ్రగ్స్, గంజాయి లాంటి కేసుల్లో ఇరుక్కొని కెరీర్ పాడుచేసుకోవద్దన్నారు. విద్యార్థులపై చిన్న కేసు నమోదైనా బ్యాడ్ రిమార్క్ ఉంటుందన్నారు. దీని ప్రభావం ఉద్యోగాల కోసం ప్రయత్నించే సమయంలో తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇక నుంచి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం నగరంలో విస్తృత తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్ఐలు జయశ్రీ, సాయిబాబా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ ఏ2047 లక్ష్య సాధనకు స్వయంసమృద్ధి పంచాయతీలే కీలకం: శ్రీ రాజీవ్ రంజన్ సింగ్



న్యూఢిల్లీ, జులై 28: న్యూఢిల్లీలోని కృషి భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర పంచాయతీరాజ్, మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ (లలన్ సింగ్).. ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమం, సమర్థ్ పంచాయతీ వేదికను ప్రారంభించడంతో పాటు పంచాయతీరాజ్ సంస్థల కోసం మోడల్ ఓఎస్ఆర్ (సొంత ఆదాయ వనరుల) నిబంధనలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ కోసం డేటా ఆధారిత పాలన-పంచాయతీ పురోగతి సూచిక (పీఏఐ) విభాగంలో ఈ- గవర్నెన్స్ జాతీయ అవార్డులు 2026 కింద కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖకు లభించిన స్వర్ణ పురస్కార ట్రోఫీ, ప్రశంసా పత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పంచాయతీరాజ్ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్ పీ సింగ్ బఘేల్, మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ... వికసిత్ భారత్ 2047 దార్శనికత నెరవేరడానికి ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమం, సమర్థ్ వేదిక, మోడల్ ఓఎన్ఆర్ నియమాలు కీలక పరిణామంగా పేర్కొన్నారు. ఇవి గ్రామ పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసి, సాంకేతికతతో కూడిన స్వయంసమృద్ధిని అందిస్తాయని తెలిపారు. దేశ ప్రజాస్వామ్య, అభివృద్ధి ప్రయాణంలో పంచాయతీరాజ్ సంస్థలే అత్యంత కీలకమైనవని అన్నారు. డిజిటల్ సాధనాలు, స్థిరమైన ఆదాయ మార్గాల ద్వారా పంచాయతీలను బలోపేతం చేయడం వల్ల గ్రామీణ స్థాయి పాలన మెరుగుపడటంతో పాటు సమగ్ర గ్రామీణాభివృద్ధి వేగవంతమవుతుందని స్పష్టం చేశారు. ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీలు తమ పరిధిలోని స్థానిక ఆస్తులను, అవకాశాలను గురించి, వాటిని నిరంతరం ఆదాయాన్నిచ్చే ప్రాజెక్టులుగా మారుస్తారని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఇక సమర్థ్ పంచాయతీ వేదిక పన్నుల విధింపు, చెల్లింపులు, పంచాయతీ రాబడుల పర్యవేక్షణను చాలా సులభంగా, పారదర్శకంగా మారుస్తుందని తెలిపారు. సొంత ఆదాయ వనరులను (ఓఎస్ఆర్) బలోపేతం చేయడంపై పదహారవ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులకు అనుగుణంగానే ఈ నిర్ణయాలు ఉన్నాయని గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో పారదర్శకతను పెంచడానికి, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పంచాయతీరాజ్ సంస్థలు, ప్రాంతీయ స్థానిక సంస్థల్లో ఎన్నికైన ప్రతినిధులను, కార్యకర్తలను శ్రీ సింగ్ కోరారు.

గ్రామ పంచాయతీలు, బ్లాక్ పంచాయతీలు తమ పరిధిలోని స్థానిక ఆస్తులను, అవకాశాలను గుర్తించి... వాటిని ఆదాయం తెచ్చిపెట్టే ప్రాజెక్టులుగా మార్చుకోవడానికి కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆత్మనిర్భర్ పంచాయత్ కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఈ ప్రాజెక్టుల తయారీకి మంత్రిత్వ శాఖ సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది. తద్వారా అవి స్థిరమైన రాష్ట్ర సామాజిక బాధ్యత (ఓఎస్ఆర్)ను నిర్మించే, బ్యాంకుల నుంచి రుణాలు పొందగల, ఆదాయాన్ని సృష్టించే ప్రాజెక్టులుగా మారతాయి. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు, ఇతర ప్రభుత్వ పథకాల అనుసంధానం, బ్యాంకుల రుణాల ద్వారా ఆర్థిక తోడ్పాటు లభిస్తుంది. నాబార్డ్, హడ్కోలు ఇందులో భాగస్వాములుగా ఉంటాయి. నాలుగేళ్ల కాలంలో మొత్తం 350 ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. మొదటి ఏడాది 50 ప్రాజెక్టులు, మిగిలిన మూడేళ్లలో ప్రతి సంవత్సరం 100 ప్రాజెక్టులు ఉంటాయి. కనీసం రూ. 50 లక్షల సొంత ఆదాయం (ఓఎస్ఆర్) ఉన్న గ్రామ పంచాయతీలు, రూ. 1 కోటి సొంత ఆదాయం ఉన్న బ్లాక్ పంచాయతీలు దరఖాస్తు చేసుకోవచ్చు. పాలకవర్గానికి కనీసం మూడేళ్ల పదవీకాలం మిగిలి ఉండాలి. ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు ఈ ఆదాయ నిబంధనలలో సడలింపు ఉంటుంది. ఇప్పటివరకు 10 రాష్ట్రాల పంచాయతీ ప్రతినిధులకు ఈ కార్యక్రమంపై అవగాహన వర్క్‌షాప్‌లు నిర్వహించారు.

సాంకేతికత ఆధారంగా పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ తీసుకొచ్చిన మొట్టమొదటి డిజిటల్ కార్యక్రమమే సమర్థ్ పంచాయతీ వేదిక. గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరులను (ఓఎన్ఆర్) సమర్థవంతంగా నిర్వహించి, వాటి ఆర్థిక సామర్థ్యాన్ని పెంచడమే ఈ జాతీయ వేదిక ముఖ్య ఉద్దేశం. పన్ను చెల్లింపుదారుల నమోదు, పన్ను నోటీసుల జారీ, ఆన్‌లైన్ చెల్లింపులు, వసూళ్లు, పర్యవేక్షణ వరకు ఓఎన్ఆర్ ప్రక్రియ మొత్తాన్ని డిజిటల్ పద్ధతిలో నిర్వహించడానికి ఇది ఉపయోగపడుతుంది. పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక స్వయం సమృద్ధికి సొంత రాబడిని పెంచాలని పదహారవ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులకు ఈ నూతన వేదిక బలాన్ని చేకూరుస్తుంది. ఇప్పటికే ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు ఇందులో భాగమవ్వగా, 51 లక్షల మందికి పైగా పన్ను చెల్లింపుదారులు నమోదయ్యారు. ఇప్పటివరకు రూ. 95 కోట్ల విలువైన పన్ను డిమాండ్ నోటీసులు జారీ చేసి, రూ. 27 కోట్లకు పైగా వసూలు చేశారు. ప్రస్తుతం మహారాష్ట్ర, మిజోరం, అస్సాం, హర్యానా, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలను కూడా ఈ వేదికలోకి తీసుకునే ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది పంచాయతీ రాజ్ సంస్థల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ మోడల్ ఓఎస్ఆర్ (సొంత ఆదాయ వనరులు) నిబంధనలను రూపొందించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకంగా ఇవి ఉపయోగపడతాయి. పదహారవ ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా రూపొందించిన ఈ నియమాలు.. ఆస్తి పన్ను, వినియోగ రుసుములు, ఇతర రుసుములు, పన్నుయేతర ఆదాయాల వంటి పంచాయతీ ఆదాయాల మదింపు, వసూలు, నిర్వహణ ప్రక్రియలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో రాష్ట్రాలకు మద్దతివ్వడమే ఈ ఓఎస్ఆర్ నియమాల లక్ష్యం. ఈ మోడల్ నియమాలు కేవలం సలహాపూర్వకమైనవి మాత్రమే. రాష్ట్రాలు తమ స్థానిక అవసరాలు, ప్రస్తుత చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా వీటిని ఆమోదించుకోవచ్చు లేదా మార్పులు చేసుకోవచ్చు. మెరుగైన ఆదాయ సేకరణను ప్రోత్సహించడం, స్థానిక పాలనను బలోపేతం చేయడం, గ్రామీణ పౌరులకు మెరుగైన సేవలు అందిస్తూనే, పంచాయతీలు ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధించేలా ఇవి తోడ్పడతాయి.

2026 జులై 1, 2 తేదీల్లో జైపూర్‌లో జరిగిన 29వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో పంచాయతీరాజ్ రంగానికి విశేష గుర్తింపు లభించింది. పంచాయతీ పురోగతి సూచికతో (పీఏఐ) సహా పంచాయతీరాజ్ శాఖకు చెందిన నాలుగు ప్రాజెక్టులు ప్రతిష్ఠాత్మక జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డులు 2026ను గెలుచుకున్నాయి. వీటిలో మూడు స్వర్ణ, ఒక రజత అవార్డులు ఉన్నాయి. డేటా ఆధారిత, క్షేత్రస్థాయి డిజిటల్ పాలనలో పంచాయతీరాజ్ రంగం సాధిస్తున్న విస్తృత పురోగతికి ఈ పురస్కారాలు నిదర్శనంగా నిలిచాయి.

# భద్రతలో సింగరేణి దేశానికే ఆదర్శం

**-ప్రమాదరహిత ఉత్పత్తే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సంస్థ**
**-56వ వార్షిక భద్రతా పక్షోత్సవంలో డీజీఎంఎస్ డైరెక్టర్ జనరల్ ఉజ్జ్వల్ తాహ్**



కరీంనగర్, జులై 28:దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థగా గుర్తింపు పొందిన సింగరేణి, భద్రతా ప్రమాణాల అమలులోనూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డీజీఎంఎస్) ఉజ్జ్వల్ తాహ్ అన్నారు. సోమవారం రాత్రి పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని శ్రీమయి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సింగరేణి 56వ వార్షిక భద్రతా పక్షోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

కార్యక్రమాన్ని సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉజ్జ్వల్ తాహ్ మాట్లాడుతూ, సింగరేణి బొగ్గు గనుల్లో భద్రతా ప్రమాణాలను మరింత పెంపొందించాలని సూచించారు. ప్రమాదరహిత ఉత్పత్తే సంస్థ లక్ష్యంగా కొనసాగాలని, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.

సింగరేణి రెస్క్యూ బృందం అత్యుత్తమ సేవలు అందిస్తూ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందని కొనియాడిన ఆయన, భద్రతా చర్యల అమలులో ప్రతి ఉద్యోగి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమ అభివృద్ధికి సమిష్టి కృషి, భద్రతా సంస్కృతి అత్యంత అవసరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీవై డీజీఎంఎస్ టీ.ఆర్. కన్నన్, సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, డీజీఎంఎస్‌కు చెందిన పలువురు డైరెక్టర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అనంతరం రామగుండం ఏరియా?1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ స్వాగతోపన్యాసం చేయగా, కార్పొరేట్ జనరల్ మేనేజర్ (సేఫ్టీ) కె. సాయిబాబు వార్షిక భద్రతా నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా భద్రతా సావనీర్‌ను ఆవిష్కరించి, భద్రతా పక్షోత్సవంలో విశేష ప్రతిభ కనబరిచిన గనులు, విభాగాలు, అధికారులు, ఉద్యోగులకు పురస్కారాలు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఖమ్మం, జులై 27:కోదాడ పట్టణంలోని వై జంక్షన్ సమీపంలో ఉన్న శ్రీ సాయిబాబా మందిరంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించిన అనంతరం రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మల్లేశ్వరి, పలువురు కౌన్సిలర్లు, భక్తులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ ఈ-విధాన్ అమలు..

## 37 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో... 33 అంగీకారం

న్యూఢిల్లీ, జులై 28:37 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల విధాన సభలకు గాను 33 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల విధాన సభలు జాతీయ ఈ-విధాన్ అప్లికేషన్ (ఎన్ఈవీఏ) అమలుకు సంబంధించిన అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. వీటిలో 21 విధాన సభలను 'నేవా' ప్రాజెక్టులో భాగంగా డిజిటల్ విధాన సభలుగా తీర్చిదిద్దారు. పార్లమెంటు ఉభయ సభల డిజిటలీకరణ మాత్రం ఎన్ఈవీఏ ప్రాజెక్టు పరిధికి వెలుపల ఉంది.

సభ కార్యకలాపాలను ఎలక్ట్రానిక్ ప్రాసెసింగుకు అనువైనవిగా మార్చడం ద్వారా సభ నిర్వహణ సామర్థ్యాన్ని 'నేవా' మెరుగుపరిచింది. ఇది కాగిత ఆధారిత ప్రక్రియలపైన ఆధారపడడాన్ని తగ్గించింది. దీంతో విధాన సభల కార్యకలాపాలను త్వరితగతిన ప్రాసెస్ చేయడం, ప్రసారం చేయడం సులభతరంగా మారింది. విధాన సభలు సమాచారాన్ని అందజేసే తీరు కూడా సరళతరమైంది. ఫలితంగా డాక్యుమెంట్ల ముద్రణ, నిర్వహణతో పాటు వాటిని భద్రపరిచి ఉంచడానికి పెట్టే ఖర్చు మిగిలింది.

'నేవా' ప్రాజెక్టు పనితీరును నీతి ఆయోగ్ పరిశీలించింది. నేవా- కాగితాల వాడకాన్ని తగ్గించిందనీ, విధానసభల కార్యకలాపాలను సుగమం చేసిందనీ పేర్కొన్నారు. చట్ట సభలు, ప్రభుత్వ విభాగాలకు మధ్య మెరుగైన సమన్వయంతో విధాన సభల పనితీరు వేగవంతమైంది. వాస్తవిక సమయంలో విధాన సభల డాక్యుమెంట్ల తక్షణ లభ్యతకు నేవా సార్వజనిక పోర్టల్ వీలు కల్పిస్తుంది. సేవాకేంద్రాలను ఏర్పాటు చేయడం సహా సామర్థ్యాన్ని పెంచే దిశగా నేవా చేపట్టిన కార్యక్రమాలు ఆసక్తిదారులకు సాంకేతిక సహాయాన్నీ, శిక్షణనీ అందించి ఈ ప్లాట్‌ఫారాన్ని అనుసరించడంలో సాయపడ్డాయని కూడా నివేదికలో తెలిపారు.

ఉపయోగించుకొనే వారి స్పందన, నిర్వహణ సంబంధిత అవసరాల ఆధారంగా నేవా అప్లికేషనుకు ఎప్పటికప్పుడు మరిన్ని మెరుగులు దిద్దుతుంటారు.

సైబర్ భద్రతను పెంచడానికి నేవా అప్లికేషనును సురక్షిత ఎన్ఐసీ మేఘ్‌రాజ్ 2.0 క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లోకి మార్చారు. భాషిణితో కలపడంతో, సార్వజనిక పోర్టల్ కంటెంటును పాఠం వారీగా (టెక్స్ట్-టు-టెక్స్ట్) అనువదించడం సాధ్యం అయింది. దీంతో భాషాపరమైన సౌలభ్యమూ మెరుగుపడింది. అన్ని ఉపకరణాలపైనా నిర్వహించడానికి వీలు ఉండేటట్లు చూడటానికి ఈ అప్లికేషనును డివైస్-ఇండిపెండెంట్ ప్లాట్‌ఫామ్ మాదిరిగా రూపొందించారు. భూమిక ఆధారిత డాష్‌బోర్డులు, విధాన సభ డాక్యుమెంట్లకు వర్క్‌ఫ్లో ఆధారిత ఎలక్ట్రానిక్ ప్రాసెసింగ్ వంటివి సభ్యులు, విధాన సభల సచివాలయాలతో పాటు ప్రభుత్వ విభాగాల వంటి వివిధ వినియోగదారుల మధ్య సమన్వయాన్ని ఏర్పరుస్తాయి.

ఈ సమాచారాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ రాజ్యసభకు ఈ రోజు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

# రైతు నేస్తం 100వ ఎపిసోడ్ విజయవంతం

నిజామాబాద్, జులై 27: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికత, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న "రైతు నేస్తం" కార్యక్రమం 100వ ఎపిసోడ్ సందర్భంగా భీమ్‌గల్ మండలంలోని చేంగల్ రైతు వేదికలో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రైతులు వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించి, వ్యవసాయ నిపుణులు అందించిన సూచనలు తెలుసుకున్నారు. అనంతరం రైతులకు నాణ్యమైన విత్తనాలపై అవగాహన కల్పిస్తూ సీడ్ మేళాను నిర్వహించారు.

వ్యవసాయ శాఖ అధికారులు పంటల ఎంపిక, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు విధానాలు, విత్తన శుద్ధి, సమగ్ర పురుగు-తెగుళ్ల నివారణ, ఎరువుల సమతుల్య వినియోగం, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై రైతులకు వివరించారు.

నాణ్యమైన ధృవీకరించిన విత్తనాలనే వినియోగించాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏడీఏ బద్దం లావణ్య, ఏఈవోలు డి. స్నేహ, ఎం. దివ్య, హెచ్ఈఓ విద్యాసాగర్‌తో పాటు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులు వ్యవసాయ నిపుణులను పంటల సాగు, విత్తనాల ఎంపిక, తెగుళ్ల నివారణకు సంబంధించిన సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా దిగుబడులను పెంచుకోవచ్చని అధికారులు తెలిపారు.

# జాతీయ రహదారి ప్రాజెక్టుల్లో ప్రజాధనాన్ని పరిరక్షించేందుకు కీలక మధ్యవర్తిత్వ కేసులో విజయం సాధించిన ఎన్‌హెచ్‌ఏఐ

న్యూఢిల్లీ, జులై 28:ఉత్తరప్రదేశ్‌లోని 151 కి.మీ. పొడవైన బరేలీ-సీతాపూర్ బీఓటీ (టోల్) ప్రాజెక్టు కోసం ఎరా ఇన్ఫ్రా ఇంజనీరింగ్ లిమిటెడ్ ద్వారా ప్రచారం పొందిన బరేలీ హైవేస్ ప్రాజెక్టు లిమిటెడ్ (బీహెచ్ఎపీఎల్)కి సంబంధించిన మధ్యవర్తిత్వ కేసులో ఎన్‌హెచ్‌ఏఐ కీలక చట్టపరమైన, ఆర్థికపరమైన విజయాన్ని సాధించింది. మే 2019లో ఈ ప్రాజెక్టు ఒప్పందాన్ని ఎన్‌హెచ్‌ఏఐ రద్దు చేసింది. మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ ఎన్‌హెచ్‌ఏఐ వాదనను సమర్థించింది. దీని ద్వారా ప్రజా వనరులను పరిరక్షించటంతో పాటు జాతీయ రహదారి ప్రాజెక్టులకు సంబంధించిన ఒప్పంద విధానాలను స్పష్టం చేసింది.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రాయితీ ఒప్పందం నుంచి వచ్చిన వాదనలు, ప్రతి వాదనలను ముగ్గురు సభ్యుల మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ పరిశీలించింది. గుత్తేదారు మొత్తం సుమారు రూ. 3,177 కోట్ల విలువైన 30 వాదనలను లేవనెత్తగా... సమగ్ర పరిశీలన అనంతరం చాలా వాదనలను ట్రిబ్యునల్ తిరస్కరించింది. రూ.46 కోట్లు, దానికి వర్తించే వడ్డీకి సంబంధించిన కేవలం మూడు వాదనలను మాత్రమే ఆమోదించింది.

మార్చి 30, 2015 నాటి అనుబంధ ఒప్పందాన్ని (ఎస్ఏ) మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ సమర్థించింది. ప్రాజెక్టు ఆలస్యాలు ఏకకాలంలో జరిగాయని, గుత్తేదారుడి చాలా వాదనలను తిరస్కరించినట్లు ట్రిబ్యునల్ వెల్లడించింది. ఆర్థిక నష్టాలు, ప్రజల అసౌకర్యానికి సంబంధించిన వాదనలతో సహా ప్రతివాదనలను ఎన్‌హెచ్‌ఏఐ దాఖలు చేసింది. ఈ ప్రతివాదనలను ట్రిబ్యునల్ అనుమతించనప్పటికీ, గుత్తేదారు లేవనెత్తిన భారీ ఆర్థిక వాదనల నుంచి ఎన్‌హెచ్‌ఏఐ విజయవంతంగా తనను రక్షించుకుంది. ఫలితంగా ప్రజాధనానికి రక్షణ లభించింది.

ఇటీవల వరుసగా సాధించిన ముఖ్యమైన న్యాయపరమైన విజయాల్లో భాగంగా వివిధ మధ్యవర్తిత్వ కేసులను ఎన్‌హెచ్‌ఏఐ సమర్థవంతంగా ఎదుర్కొంది. జూన్ 2026లో కర్ణాటకలోని తుమకూరు-చిత్రదుర్గ 6 లైన్ల ప్రాజెక్టుకు సంబంధించిన మధ్యవర్తిత్వ కేసులో రూ.1,202 కోట్ల లాభంతో ఎన్‌హెచ్‌ఏఐకి అనుకూలంగా తీర్పు వెలువడింది. ఏప్రిల్ 2026లో పానిపట్- జలంధర్ హైవే ప్రాజెక్టుకు సంబంధించిన రెండు మధ్యవర్తిత్వ కేసుల్లో గుత్తేదారు దాదాపు రూ.8,375 కోట్లు డిమాండ్ చేయగా, రూ. 2,888.64 కోట్ల విలువైన కౌంటర్-క్లెయిమ్స్‌ను ఎన్‌హెచ్‌ఏఐ లేవనెత్తింది. ఎన్‌హెచ్‌ఏఐకి అనుకూలంగా రూ. 819.96 కోట్లకు ఆమోదం లభించింది. మే 2026లో గుజరాత్‌లోని ఎన్‌హెచ్-48లో కామ్రేజ్-చల్తాన్ విభాగం 6 లైన్లకు సంబంధించిన మధ్యవర్తిత్వ కేసులో గుత్తేదారు దాదాపు రూ.174.49 కోట్లు ఇవ్వాలని కోరగా.. కేవలం రూ.54 లక్షల వరకు మాత్రమే ట్రిబ్యునల్ ఆమోదించింది.

మధ్యవర్తిత్వ కేసుల్లో సాధించిన విజయాలు.. పటిష్ఠమైన ఒప్పంద నిర్వహణ, సమర్థవంతమైన న్యాయ వ్యూహంపై ఎన్‌హెచ్‌ఏఐ దృష్టిని స్పష్టం చేస్తున్నాయి. ఇది జాతీయ రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధి, నిర్వహణలో పారదర్శకత, ఒప్పంద నిబంధనలను కాపాడుతూనే, ప్రజా ధనాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఎన్‌హెచ్‌ఏఐ సంకల్పాన్ని మరింత బలపరుస్తుంది.

# పారదర్శకంగా ఓటరు నమోదు చేపట్టాలి: నాగం వర్షిత్ రెడ్డి



నల్గొండ, జులై 28:ఓటరు నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించి, నిజమైన అర్హులైన ఓటర్లను మాత్రమే జాబితాలో చేర్చాలని బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు, 39వ బూత్‌లో జరుగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు నమోదు) ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బీఎల్‌వో బుచ్చిరాములతో మాట్లాడిన ఆయన, ఓటరు జాబితా రూపకల్పనలో నిజాయితీ, నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు.

స్థానికంగా నివాసం లేని బోగస్ ఓటర్లను గుర్తించి జాబితా నుంచి తొలగించాలని, చట్టబద్ధమైన అర్హులకే ఓటు హక్కు కల్పించేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకరయ్య, ఫ్లోర్ లీడర్ బుడ్డ సురేష్, పలువురు నాయకులు, బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు

## వెదిరె మేఘా రెడ్డికి ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు-2026



నల్గొండ, జులై 28:విద్యా రంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా వెదిరె ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, చైర్మన్ వెదిరె మేఘా రెడ్డికి ప్రతిష్టాత్మక ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు?2026 లభించింది.

న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాన్ఫరెన్స్ అండ్ అవార్డ్స్-2026 కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డా. సుకాంత మజుందార్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.

-ఈ సందర్భంగా వెదిరె మేఘా రెడ్డి మాట్లాడుతూ, ఈ అవార్డు తన వ్యక్తిగత విజయమే కాకుండా వెదిరె ఫౌండేషన్ విద్యా రంగంలో అందిస్తున్న సేవలకు దక్కిన గుర్తింపని అన్నారు.

-ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందని, ఇదే స్ఫూర్తితో విద్యాభివృద్ధి, సమాజ సేవ కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

# మండలంలో ఎస్ఐఆర్ నమోదు 100 శాతం పూర్తి

నిజామాబాద్, జులై 27: వేల్పూర్ మండలంలోని 18 గ్రామాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియ 100 శాతం పూర్తయిందని తహసిల్దార్ అనిరుద్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీపీఓలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమష్టి కృషితో ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందన్నారు. ఈ సందర్భంగా అందరికీ తన తరఫున అభినందనలు తెలిపారు.

జీపీఓలు, బీఎల్ఓలు, బీఎల్ఏలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇంటింటికీ తిరిగి అర్హుల వివరాలను నమోదు చేశారని చెప్పారు.

ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ విజయవంతంగా పూర్తికావడంలో సేవలందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తహసిల్దార్ అనిరుద్ ఆంధ్రప్రభతో పేర్కొన్నారు.

# ప్రకృతి పరిరక్షణ, గౌరవించడంలో మానవ సంక్షేమం: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జులై 28:ప్రకృతిని రక్షించడంతో పాటు గౌరవించడంలో మానవాళి సంక్షేమం ఇమిడి ఉందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఈ ధర్మసమ్మత జీవన మార్గాన్ని అనుసరించడమే కాకుండా, ప్రకృతితో సద్భావనను కలిగివుంటూ మనుగడ సాగించే స్ఫూర్తిని భారత్ అనాదిగా పాటిస్తున్న సంప్రదాయాలు కూడా మనకు అందిస్తున్నాయని ఆయన అన్నారు.

"లోకపాలాశ్చ తే సర్వే వాసవప్రముఖాస్తథా, రుతవః షట్ చ తే సర్వే మాసాః సంవత్సరాః క్షపాః, దినాని చ ముహూర్తాశ్చ స్వస్తి కుర్వన్తు తే సదా, శ్రుతిః స్మృతిశ్చ ధర్మశ్చ పాతు త్వాం పుత్ర సర్వతః" అనే ఓ సంస్కృత సుభాషితాన్ని ప్రజలతో ప్రధానమంత్రి పంచుకున్నారు.

'ప్రకృతితో సద్భావననీ, ధర్మసమ్మతినీ కలిగి ఉండే జీవన విధానం సంతోషానికీ, భద్రతకీ, శ్రేయానికీ ఆధారంగా నిలుస్తుంది. దిక్కులను సంరక్షించే వారూ, ఇంద్రుని నాయకత్వంలో ప్రముఖ దేవతలూ, ఆరు రుతువులూ, అన్ని నెలలూ, సంవత్సరాలూ, రాత్రులూ, పగళ్లూ, శుభ ఘడియలూ ఎల్లవేళలా ఆశీస్సుల్నీ, సౌభాగ్యాన్నీ అందించు గాక. వేదాలు, పవిత్ర సంప్రదాయాలు, ధర్మబద్ధ నడవడిక.. ఇవి అన్ని కాలాల్లోనూ, అన్ని విధాలుగానూ అందరినీ కాపాడు గాక' అని ఈ సుభాషితం చెబుతోంది. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక సందేశాన్ని ప్రధానమంత్రి పొందుపరుస్తూ:లః "ప్రకృతిని సంరక్షించడంలో, గౌరవించడంలో మానవ సంక్షేమం ఇమిడి ఉంది. మన సంప్రదాయాలు కూడా ఈ ధర్మసమ్మత ఆచరణకు మొగ్గు చూపే స్ఫూర్తిని మనకు అందిస్తున్నాయి. "లోకపాలాశ్చ తే సర్వే వాసవప్రముఖాస్తథా, రుతవః షట్ చ తే సర్వే మాసాః సంవత్సరాః క్షపాః, దినాని చ ముహూర్తాశ్చ స్వస్తి కుర్వన్తు తే సదా, శ్రుతిః స్మృతిశ్చ ధర్మశ్చ పాతు త్వాం పుత్ర సర్వతః" అని పేర్కొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై పోరాటం కొనసాగిస్తాం..

అమరావతి, జులై 28: మెగా డీఎస్సీలో అక్రమాలు, పేపర్ లీకేజీ జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరులో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. చిత్తూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ విజయానంద రెడ్డి, పూతలపట్టు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం నిర్వహించిన సభలో ఇద్దరు నేతలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

చిత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ విజయానంద రెడ్డి మాట్లాడుతూ? కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు. సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మెరిట్ సాధించిన పేద డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, అక్రమాలకు పాల్పడి అర్హత లేని వారికి ఉద్యోగాలు కల్పించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారిని తొలగించి, అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. న్యాయం జరిగే వరకు యువజన, విద్యార్థి, సోషల్ మీడియా విభాగాలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

కేంద్రంలో నీట్ పరీక్ష వ్యవహారంలో బాధ్యత వహించినట్లు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన నేపథ్యంలో, అదే తరహాలో రాష్ట్రంలో డీఎస్సీ అక్రమాలపై లోకేష్ కూడా నైతిక బాధ్యత తీసుకోవాలని విజయానంద రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగుతోందని, ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

చిత్తూరు అభివృద్ధి విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు.






# ప్రతి ఇంటికి ఇంకుడు గుంత.. ప్రతి పొలానికి పంట కుంట నిర్మించాలి

మహబూబ్‌నగర్, జులై 27: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమం ద్వారా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని ఊట్కూర్ ఎంపీడీవో పావని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత, ప్రతి పొలంలో పంట కుంట నిర్మించుకొని నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.

మంగళవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఎం. రేణుక భరత్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు ఎంపీడీవో పావని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం వల్ల భూగర్భ జలాలు పెరిగి భవిష్యత్ తరాలకు తాగునీరు, సాగునీటి సమస్యలు తగ్గుతాయని అన్నారు.

జలసిరి కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని, ప్రతి కుటుంబం స్వచ్ఛందంగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవడంతో పాటు రైతులు తమ వ్యవసాయ భూముల్లో పంట కుంటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ, సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తారని తెలిపారు.

ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తప్పనిసరిగా ఫార్మ్ పాండ్లు (పంట కుంటలు) నిర్మించుకునేలా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.

ఊట్కూర్ సర్పంచ్ ఎం. రేణుక భరత్, మల్లేపల్లి సర్పంచ్ కతలప్ప, పెద్ద జట్రం సర్పంచ్ వాకిటి వెంకటేష్, బిజ్వార్ సర్పంచ్ అంజయ్య, చిన్నపొర్ల సర్పంచ్ గాండ్ల నికిత, అమీ న్పూర్ సర్పంచ్ నాగేష్‌తో పాటు పలువురు సర్పంచ్‌లు మాట్లాడు తూ గ్రామాభివృద్ధికి జల సంరక్షణ అత్యంత కీలకమని పేర్కొ న్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, ప్రతి రైతు పొలంలో పంట కుంటల నిర్మాణానికి గ్రామపంచాయతీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని తెలిపారు.

# మెదక్ రైతులకు ఆయిల్ ఫామ్ సాగు సువర్ణ అవకాశం

## ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని సూచన



మెదక్, జులై 27:మండల పరిధిలోని చల్మెడ గ్రామంలోని లీ ఫామ్ ఆయిల్ ఫామ్ నర్సరీని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీని పరిశీలించి, అక్కడి ఏర్పాట్లు, మొక్కల పెంపకం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లా రైతులకు ఆయిల్ ఫామ్ సాగు సువర్ణ అవకాశమని అన్నారు. జిల్లాలో లీ ఫామ్ సంస్థ ఆయిల్ ఫామ్ మొక్కలను పెంచి రైతులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.

తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే పంటగా ఆయిల్ ఫామ్ రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం నాలుగు లక్షల ఆయిల్ ఫామ్ మొక్కలు రైతులకు అందుబాటులో ఉన్నాయని, ఆయిల్ ఫామ్ సాగుతో పాటు ఇతర అంతర పంటలను కూడా సాగు చేసుకునే అవకాశం ఉందని వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీ అందిస్తున్నందున రైతులు ఈ పంట సాగుపై ఆసక్తి చూపాలని కలెక్టర్ కోరారు.

అనంతరం లీ ఫామ్ డైరెక్టర్ రంగనాయక్‌తో కలిసి కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆయిల్ ఫామ్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఎంపీడీవో రాజిరెడ్డి, ఏపీఓ శ్రీనివాస్, ఏవోఓ శ్రీలత, ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

హైదరాబాద్, జులై 27: మండల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు.

మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలను శాఖల వారీగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను పరిశీలించి నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రభుత్వ సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై బీఎల్ఓలు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.

అనంతరం రెడ్డిపల్లి గురుకుల పాఠశాలలో ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద రూ.70 లక్షలతో మంజూరైన డైనింగ్ హాల్‌కు భూమిపూజ చేశారు. అలాగే అంచన్‌పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట ఉపేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంత లక్ష్మారెడ్డి, ఎంపీడీవో మంజుల, డిప్యూటీ తహసీల్దార్ రాజగోపాల్, ఏవో రాధమ్మ, ఏపీఎం రజిత, సర్పంచుల సంఘం అధ్యక్షుడు భగవంతు రెడ్డి, పీసీసీ మెంబర్ నరసింహారావు, సర్పంచులు చెన్నయ్యపల్లి తండా సర్పంచ్ దశరథ్ నాయక్, చెన్నారెడ్డి, వీరన్న, టీకే నాయక్, లక్ష్మారెడ్డి, గుర్రాల నవనీత, రామచంద్ర, సుజాత, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఘనంగా ప్రారంభమైన 'వన మహోత్సవం'

## -నగరాన్ని 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యం - నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, జులై 27: (నేటినిజం ప్రతినిధి). కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంతో చేపట్టిన'వన మహోత్సవం' కార్యక్రమాన్ని 53వ డివిజన్ సాయి నగర్‌లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. నగరాన్ని కేవలం 'క్లీన్ సిటీ'గానే కాకుండా క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నగర మేయర్ తెలిపారు. వన మహోత్సవం ప్రారంభోత్సవంలో భాగంగా సాయి నగర్‌లో ఒకే రోజు సుమారు 500 మొక్కలను నాటారు. నగరవ్యాప్తంగా ప్రతి ఇంటికి రెండు చొప్పున పూల లేదా పండ్ల మొక్కలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని గృహాలకు 3 లక్షల మొక్కలను పంపిణీ చేయడంతో పాటు, వివిధ డివిజన్లలో సుమారు లక్ష మొక్కలను నాటే లక్ష్యాన్ని నగరపాలక సంస్థ నిర్దేశించుకుంది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, భవిష్యత్తులో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న అనుకూల సమయంలో మొక్కలు నాటితే అవి సులభంగా పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. నగర ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ, కరీంనగర్‌ను 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ' గా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థకు సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొంపెల్లి శ్వేత రమన్, వంగల పవన్ కుమార్, కాలనీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మహిళలు , స్థానికులు మరియు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడివాడ కొత్త బస్టాండ్‌కు ముహూర్తం!



అమరావతి, జులై 28: ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ప్రజల చిరకాల కల అయిన ఆర్‌టీసీ బస్టాండ్ నిర్మాణ పనులను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం అధికారులతో కలిసి సమీక్షించారు. గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో ఆర్‌టీసీ డి.ఈ జగదీష్ బస్టాండ్ నిర్మాణ పురోగతిని ఎమ్మెల్యేకు వివరించారు.

నిర్మాణంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని, నిర్ణీత సమయానికల్లా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే రాము స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ? గుడివాడ ప్రజల భావోద్వేగంతో కూడుకున్న ఆర్‌టీసీ బస్టాండ్ సమస్యను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుందన్నారు. బస్టాండ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఆగస్టు నెలాఖరుకల్లా స్లాబ్ పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే రాము తెలిపారు. మరో నాలుగు నెలల్లోపు నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తామని స్పష్టం చేశారు.

బస్టాండు మాత్రమే కాకుండా గుడివాడ ఆర్‌టీసీ డిపో కార్యాలయ భవన నిర్మాణానికి దాత అన్నే నరసింహారావు దంపతులు 3 కోట్ల రూపాయల భారీ విరాళం అందించారని, వారి దాతృత్వానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. దాతల నిధులతో పాటు ప్రభుత్వం కేటాయించే నిధులతో ఆధునిక సౌకర్యాలతో కూడిన బస్టాండ్ బాగున నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు.

బైపాస్ రోడ్డు, ప్రధాన రహదారులు, శివారు కాలనీల రోడ్ల సమస్యలను ఇప్పటికే పరిష్కరించామన్నారు.

# అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం: మంత్రి కందుల దుర్గేష్

అమరావతి, జులై 28: డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజవరం (పేరవరం)లోని శ్రీ వశిష్ఠ గౌతమి పిరమిడ్ ధ్యాన మహాక్షేత్రంలో నిర్వహించిన గురుపౌర్ణమి మహోత్సవాల్లో రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవనానికి యోగా, ధ్యానం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగా, ధ్యానాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. ప్రకృతి ఒడిలో ఆధ్యాత్మికతను, ధ్యానాన్ని ప్రజలకు చేరువ చేస్తున్న ధ్యాన కేంద్రం నిర్వాహకులను ఆయన అభినందించారు.

కోనసీమలోని ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను అనుసంధానం చేస్తూ "కోనసీమ టూరిజం సర్క్యూట్" అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజవరం పిరమిడ్ ధ్యాన కేంద్రం, గోదావరి తీర అందాలు, వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి ఆలయం, వాటర్ స్పోర్ట్స్ వంటి ప్రాంతాలను కలిపి సమగ్ర పర్యాటక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసి, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో చర్చించి అవసరమైన నిధులు సాధించేందుకు ప్రయత్నిస్తానని కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆధ్యాత్మికత, వెల్‌నెస్, యోగా, ధ్యానం, ప్రకృతి పర్యాటకాన్ని సమన్వయం చేస్తూ కోనసీమను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు.

# భారత రాజకీయాల్లో విద్యార్థుల నిరసన ఓ కీలక మలుపు: కేటీఆర్

న్యూఢిల్లీ, జులై 28: నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టిన అంశంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్(ఐఖీ) స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ఓ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల ఆందోళన ఓ విశిష్టమైందన్నారు. భారత రాజకీయ వ్యవస్థలో అది కీలక మలుపు లాంటిదన్నారు. ఇక ఒకవేళ పార్లమెంట్‌లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడితే, దక్షిణాది రాష్ట్రాలకు సరైన ప్రాతినిధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు. ద హిందూ మీడియాతో ఆయన మాట్లాడుతూ .. విద్యార్థుల నిరసన కేవలం పేపర్ లీకేజీలకు చెందిన అంశం మాత్రమే కాదు అని, కానీ ప్రజల్లో ఉన్న భావోద్వేగాలకు ఓ ట్రిగ్గర్ పాయింట్‌లా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, కానీ దాని నుంచి రికవరీ అయ్యేందుకు బీజేపీ ఇంకా సమయం ఉందని కేటీఆర్ అన్నారు. అయితే ప్రతిపక్షాలకు మాత్రం ఇంకా గడ్డురోజులే ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి..

## బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ జీవన్ రెడ్డి

జగిత్యాల, జూలై 28 : గత శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళిక వాగ్దానాలు మొదటి సంవత్సరం 2లక్షల ఉద్యోగాలు, తదుపరి ఏటా లక్ష చొప్పున ఉద్యోగాల కల్పనతో పాటు, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, రెవెన్యూ కార్యాలయాలలో తొలగించిన 600 మంది కంప్యూటరు ఆపరేటర్లను విధుల్లోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ జీవన్ రెడ్డి స్పష్టం డిమాండ్ చేశారు. ఈ మేరకు జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి మంగళవారం లేఖ రాశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత సాధారణ శాసన సభ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వంలో ఖాళీలుగా ఉన్నటువంటి ఉద్యోగాలన్ని నిర్ణీత కాల వ్యవధిలో సంవత్సర కాలంలో భర్తీ చేసే విధంగా, తదుపరి ఏర్పడే ఖాళీలన్ని ఏ సంవత్సరానికి, ఆ సంవత్సరం భర్తీ చేయబడేవిధంగా, జాబ్ క్యాలెండర్ విడుదల చేయబడటంతోపాటు, ప్రస్తుతం ప్రభుత్వ బాధ్యతల నిర్వహణలో ఉన్న కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా సేవలందిస్తున్న వారినందరిని ప్రాధాన్యత క్రమంగా శాశ్వత ప్రాతిపదికన క్రమబద్ధీకరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రకటన లో గుర్తు చేశారు.

దాదాపు రెండున్నర సంవత్సరాలపైగా కాలం గడిచినప్పటికి ఇంతవరకు, ఎన్నికల సమయంలో పేర్కొన్న విధంగా, మొదటి సంవత్సరం 2లక్షల ఉద్యోగాల భర్తీగాని, తదుపరి ప్రతీ సంవత్సరం లక్ష ఉద్యోగాల భర్తీ చేయబడేవిధంగా కార్యక్రమం అమలు చేయలేకపోవటంతోపాటు, జాబ్ క్యాలెండర్ విడుదలకు సంబంధించి గాని, ఏ వాగ్దానం అమలు చేయలేదన్నారు.

వీటికి తోడు, కనీసం రాజీవ్ యువ వికాసం లాంటి కార్యక్రమాల ద్వారా స్వయం ఉపాధి కార్యక్రమాల కల్పనకు సంబంధించి ఈ 30 మాసాల కాలంలో ఏ ఒక్కరికి కూడా అవకాశం కల్పించ లేద న్నారు. వీటికి తోడు, ఈ మధ్య గత దశాబ్దకాలంపై నుండి రెవె న్యూ కార్యాల యా లలో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ, ఉపాధి పొందుతు న్నటువంటి దాదాపు 600పైగా కంప్యూటర్ ఆపరేటర్ లను, ఏ కారణం లేకుండ, విధుల నుండి తొలగించారన్నారు. రాష్ట్ర స్థాయి లో 600పైగా కుటుంబాలు రోడ్డున పడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. నిరుపేదలకు, ప్రత్యేకంగా యువతకు అండగా నిలుస్తుందని భావించిన ప్రజా ప్రభుత్వంగా భావించే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపట్ల, ఏవిధమైన కార్యాచరణ అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించటానికితోడు, భవిష్యత్ ప్రణాళిక సూచించే జాబ్ క్యాలెండర్ విడుదల చేయబడలేకపోవటం, నిరుద్యోగ యువతకు కనీసం ప్రైవేట్ రంగంలో స్వయం ఉపాధి కల్పనకు రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు నోచుకోవడం లేదన్నారు. నిరుద్యోగ యువత పూర్తిగా నిరాశ, నిస్పృహలకులోనవుతున్న పరిస్థితులకు తోడు, దశాబ్ద కాలం నుండి రెవెన్యూ కార్యాలయాలలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లను ఏకపక్షంగా తొలగించడం ప్రభుత్వ నియంతృత్వ విధానానికి అద్దం పడుతుందన్నారు.

ఈ పరిస్థితులలో, ప్రజా ప్రభుత్వంగా భావించే కాంగ్రెస్ పార్టీ 2023 సాధారణ శాసనసభ ఎన్నికలలో చేసిన వాగ్దానాలు, ఎన్నికల ప్రణాళికలకు అనుగుణంగా, భర్తీ చేయాల్సిన మొదటి సంవత్సరం 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు, 2025-26కు సంబంధించి లక్ష ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందటానికి ఉపయోగపడే రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి కార్యక్రమాల అమలు తక్షణమే చేసే విధంగా, కార్యాచరణ అమలు చేయటంతో పాటు, ఇంతవరకు రెవెన్యూ కార్యాలయాల్లో తొలగించిన 600పైగా కంప్యూటర్ ఆపరేటర్లను తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య పరిష్కరించాలని రోడ్డుపై బైఠాయించి ఆందోళన



ఖమ్మం, జులై 27:తరచుగా విద్యుత్ ప్రసారం నిలిచిపోవడంతో ఆగ్రహించిన ప్రజలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టిన సంఘటన మంగళవారం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామంలో స్థల దాత సహాయంతో అధికారులు విద్యుత్ సబ్ స్టేషన్‌ను నిర్మించారు. ఆనాడు స్థల దాతకు అధికారులు ఇచ్చిన హామీని ఇంతవరకు అమలు చేయకపోవడంతో ఆగ్రహించిన ఆమె తరచుగా సబ్ స్టేషన్ లోకి చొరబడి విద్యుత్ ప్రసారాన్ని నిలిపివేస్తుంది. దీంతో కరెంట్ లేక ఇబ్బందులు పడుతున్న సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల ప్రజలు స్థానిక సర్పంచులతో కలిసి ఇల్లెందు- కారేపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు.

సుమారు రెండు గంటల పాటు జరిగిన ఆందోళనతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, సీఐ నూనావత్ సాగర్, ఎస్ఐ బైరు గోపి విద్యుత్ అధికారులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించి విరమింపజేశారు. అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ నుండి కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు. ఇప్పటికైనా తన సమస్యకు పరిష్కారం చూపించకపోతే మళ్లీ కరెంట్ సరఫరాను నిలిపివేస్తానని స్థల దాత హెచ్చరించడం కొసమెరుపు.

# మోటార్ల ముఠా గుట్టురట్టు.. ఏడుగురు నిందితుల అరెస్ట్



ఆదిలాబాద్, జులై 27:మండల పరిధిలో రైతుల పొలాల్లో ఏర్పాటు చేసిన నీటి మోటార్ల చోరీలకు పాల్పడుతున్న ముఠాను పొన్నూరు రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో ఏడుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

మండలంలో రాత్రి సమయాల్లో పొలాల్లో ఉపయోగించే వాటర్ మోటార్లు వరుసగా చోరీకి గురవుతున్నాయని రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై దర్యాప్తు చేపట్టిన పొన్నూరు రూరల్ సీఐ పి. కృష్ణయ్య ప్రత్యేక దృష్టి సారించారు.

దర్యాప్తులో భాగంగా రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ క్రెటా కారును పోలీసులు గుర్తించారు. ఆ వాహనం వివరాలను సేకరించి విచారణ చేపట్టగా, తాడికొండ మండలం ఉప్పార ఫణిదారం గ్రామానికి చెందిన తాడిశెట్టి నాగేశ్వరరావు మరికొందరితో కలిసి వాటర్ మోటార్ల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ప్రధాన నిందితుడు తాడిశెట్టి నాగేశ్వరరావుతో పాటు తాడిశెట్టి వంశీ, ఊటుకూరు చరణ్, షేక్ అఖిల్, మిండల సాంబశివరావు, కటారి సాంబశివరావు, పెద్ద పలకలూరు గ్రామానికి చెందిన మరియప్ప అలియాస్ పెరియాస్వామి (స్క్రాప్ వ్యాపారి)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వారిని విచారించగా తెనాలి, చుండూరు, పొన్నూరు రూరల్ పరిసర ప్రాంతాల్లో మొత్తం 91 నీటి మోటార్లను దొంగలించినట్లు నిందితులు అంగీకరించినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. దొంగలించిన నీటి మోటార్ల విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.15.47 లక్షలు ఉంటుందని వెల్లడించారు.

నిందితుల నుంచి దొంగలించిన సొత్తుతో పాటు రెండు కార్లు, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ 360 కెమెరాల ద్వారా నిందితుల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ కేసు దర్యాప్తు చేసినట్లు పేర్కొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న వాటర్ మోటార్ల చోరీ కేసును సమర్థవంతంగా ఛేదించిన పొన్నూరు రూరల్ పోలీసులను ఎస్పీ అభినందించారు.

# కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

## తిరుమల విద్యాసంస్థల చైర్మన్ సోదరుడు మృతి



అమరావతి, జులై 28:కృష్ణా జిల్లా బాపులపాడు మండలం బొమ్ములూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై ఆగివున్న లారీని ఓ కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మరణించగా.. అతని భార్య తీవ్రంగా గాయపడింది.

ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

మృతుడిని రాజమహేంద్రవరం పట్టణానికి చెందిన తిరుమల విద్యాసంస్థల చైర్మన్ తిరుమలరావు సోదరుడు నున్నా సురేశ్‌గా గుర్తించారు.

మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. గాయపడిన అతని భార్యను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఈ యాక్సిడెంట్‌పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నున్నా సురేశ్ దంపతులు విజయవాడ నుంచి రాజమహేంద్రవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

# అనివార్యమైన పులుల సంరక్షణ

29 జూలైన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం నిర్వహిస్తారు. పులుల ఆవాసాల రక్షణ, విస్తరణకు ప్రోత్సహించడానికి... పులుల పరిరక్షణపై అవగాహన ద్వారా పొందే మద్దతుకోసం 2010 నుండి ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు.

2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో జరిగిన పులుల సంరక్షణ సమావేశంలో ఈ అంతర్జాతీయ పులుల దినోత్సవం ప్రకటించ బడింది. పులుల సహజ ఆవాసాలను పరిరక్షించే విధంగా వ్యవస్థను ప్రోత్సహించడం, పులి సంరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచి వారినుండి సహాయాన్ని అందుకోవడం ఈ దినోత్సవ ముఖ్యోద్దేశ్యం. ఈ దినాన్ని పురస్కరించుకొని పులుల సంరక్షణ, వాటి సంతతి వృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల గురించి ప్రణాళికలు ప్రభుత్వాలు సిద్ధం చేసుకుంటాయి.

పులులు పుట్టాక... ఎక్కువ కాలం తమ తల్లిదండ్రులపై ఆధారపడవు. తమకు తాము కాళ్లపై నిలబడటానికి ఇష్టపడతాయి. రెండేళ్ల తర్వాత విడిగా వెళ్లిపోతాయి. మగ పులులకు మూడేళ్ల తర్వాత సెక్సువల్ మెచ్యూరిటీ వస్తుంది. ఆడ పులులకు నాలుగేళ్ల తర్వాత అది వస్తుంది. పులులు 20 ఏళ్ల దాకా బతుకుతాయి. పులి పిల్లలు పుట్టినప్పుడు వాటికి కళ్లు కనపడవు. తమ తల్లు నుంచి వచ్చే వాసనను బట్టి తల్లిని అనుసరిస్తాయి. పులి పిల్లల్లో సగం ఆకలితో చనిపోతాయి. చలికి వాతావరణ పరిస్థితులకు తట్టుకోలేక చనిపోతాయి. ప్రతీ పులికీ చారలు వేర్వేరుగా ఉంటాయి. మనుషుల్లో ఏ ఇద్దరికీ ఒకేలాంటి వేలి ముద్రలు ఉండనట్లే... ఏ రెండు పులులకూ ఒకేరకమైన చారలు ఉండవు. పులులు బాగా ఈదగలవు. ఆహారం కోసం చాలా దూరం ఈదుతూ వెళ్లగలవు. సింహాలు గుంపులుగా జీవిస్తాయి. పులులు విడివిడిగా జీవిస్తాయి. ప్రతీ పులీ తనకంటూ ప్రత్యేక ప్రాంతాన్ని ఎంచుకుంటుంది. బాగా పెరిగిన పులి 140 కేజీల నుంచి 300 కేజీల దాకా ఉంటుంది. పులులు గంటకు 65 కిలోమీటర్ల వేగంతో పరుగెడతాయి. పులుల పాదాల కింద మెత్తగా ఉండి, నడిచేటప్పుడు శబ్దం రాదు. వేటాడేటప్పుడు నిశ్శబ్దంగా వచ్చి పరుగెడతాయి.

పులిని, 1986 నుండి ఐయూసిఎన్ రెడ్ జాబితాలో అంతరించిపోతున్న అంశాల జాబితాలో చేర్చారు. గత 100 సంవత్సరాలలో, 97 శాతం అడవి పులులను ప్రపంచం కోల్పోయింది.

20వ శతాబ్దపు ప్రారంభంలో పులి లెక్కింపులో లక్ష ఉన్నట్లు తెలగా, 2013 లో 3274 కు తరువాత 2014 లో 3200 తగ్గిపోయాయి.

మానవుల నగరాల విస్తరణ, వ్యవసాయం తదితర కారణాల వల్ల పులుల 93శాతం మేర సహజ ఆవాసం కోల్పోయాయి. అంతే కాకుండా, మానవ - వన్యప్రాణి సంఘర్షణ, వాతావరణ మార్పు కూడా పులుల జనాభా క్షీణతకు, మనుగడ నష్టానికి కారణాలు.

ప్రపంచ దేశాల్లో, అత్యధిక సంఖ్యలో 2226 పులులతో భారత దేశం ఉంది. భారత దేశం తర్వాత 500 పులులతో మలేషియా అనుసరిస్తున్నది. 2004 లో 440 పులులతో మూడో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్, టైగర్ సెన్సస్ 2015 లో 106 కు పులుల జనాభా క్షీణతను చవిచూసింది.

**జూలై 29...అంతర్జాతీయ పులుల దినోత్సవం**




పులులు అంతరించి పోకుండా రక్షించడానికి 2010 లో రష్యాలోని సెయింట్ పీటర్స్బర్గ్ టైగర్ సమ్మిట్ వద్ద పులుల దినోత్సవం స్థాపించ బడింది. ఈ సమ్మిట్ 2022 కల్లా ప్రపంచ పులుల జనాభా రెట్టింపు చేసేందుకు ప్రతినపూనింది.

జాతీయ పులుల సంరక్షణ ప్రాధికార సంస్థ (నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ- ఎన్‌టీసీఏ) దేశవ్యాప్తంగా పులులను లెక్కిస్తుంది. రాష్ట్రాల్లోని అన్ని అడవుల్లో నాలుగేళ్లకో సారి ఈ గణన జరుగుతుంది. వన్యప్రాణుల గణాంక సేకరణ దేశంలోని అన్ని అటవీ ప్రాంతాల్లో జరుగుతుంది. అటవీ సిబ్బంది రోజూ సుమారు నాలుగు కిలోమీటర్లు నడుచు కుంటూ వెళ్లి, పులులతో పాటు ఇతర వన్యప్రాణుల ఆధారాలను అన్వేషిస్తారు. 2014 నుండి ఎన్‌టీసీఏ వన్యప్రాణుల లెక్కింపులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలను వాడుతోంది. వీటిని వన్యప్రాణులు తిరిగే ప్రదేశాల్లో ఎదురెదురుగా చెట్లకు అమరుస్తారు. ఒకటి నుంచి రెండు అడుగుల ఎత్తులో ఉంచే ఈ కెమెరాలు 24 గంటలూ వాటంతటవే పనిచేస్తాయి. చిత్రాల్లోని జంతువుల ఎత్తు, చారలు, నడకను పరిగణన లోకి తీసుకొని వాటి సంఖ్యను లెక్క గడతారు.

భారత దేశంలో దాదాపు 3 వేల పులులు ఉన్నాయని లెక్కలు చెపు తున్నాయి. పులుల ఆవాసానికి ప్రపంచంలోనే భారత దేశం అనువైన ప్రాంతం. దేశంలో క్రమంగా పులుల జనాభా పెరిగి పోతోంది. 2006లో 1,411, 2010లో 1,726, 2014లో 2,226 పులులు ఉండగా, 2018లో ఆ సంఖ్య 2,967కు చేరుకుంది. ప్రతి నాలుగేండ్లకు ఒకసారి పులుల గణన చేపడుతారు.

2014లో అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పులుల సంఖ్య 68 కాగా, 2018 నాటికి ఏపీ, తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కు చేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. దేశం లోని అతిపెద్ద అభయారణ్యాల్లో ఒకటైన నాగార్జునసాగర్ - శ్రీశైలం పులుల అభయారణ్యంలో 2006లో 95 పులులు ఉండేవి. 2010లో వీటి సంఖ్య 72కు, 2014 నాటికి 68కి తగ్గింది. అయితే, 2018 లెక్కల్లో ఈ సంఖ్య పెరిగింది.

రాచ ఠీవికి పెట్టింది పేరైన పులి భారతదేశ జాతీయ జంతువు. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించిన భారత్ మరుసటి ఏడాది ప్రాజెక్ట్ టైగర్‌ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చింది. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు చేశారు.

అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఆలిండియా టైగర్ ఎస్టిమేషన్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ అడవుల్లో 26 పులులు ఉన్నట్లు తేలింది. గతంలో 20 పులులు ఉన్నట్లు ఓ అంచనా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ చేపట్టిన అటవీ రక్షణ చర్యల వల్లే పులుల సంఖ్య పెరిగేందుకు దోహద పడ్డాయి. తెలంగాణలో పులుల సంఖ్య పెంచే కార్యక్రమాలను రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడు తున్నారు. రాష్ట్రంలో కవ్వాల్, అమ్రాబాద్ రెండు అభయా రణ్యాలున్నాయి. రాబోవు రోజుల్లో పులుల అభివృద్ధికి మరిన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమే కాకుండా వాటి రక్షణ కోసం వ్యవస్థను కట్టుదిట్టం చేయడానికి, చర్యలు తీసుకుంటున్నారు. పులి చర్మం, గోళ్ల కోసం వాటిని చంపే వారి పట్ల శిక్షలను కఠిన తరం చేసేందుకు కార్యాచరణ అనుసరిస్తున్నారు.



–రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష



రాజన్న సిరిసిల్ల, జులై 27:(నేటినిజం ప్రతినిధి): మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి రూ.2 వేల జరిమానా కూడా విధించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో సిరిసిల్లకు చెందిన బుర్రా చంద్రశేఖర్ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిపై కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్ఐలు రవీందర్ నాయుడు, శ్రవణ్ ఆధ్వర్యంలో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్ వాదనలు వినిపించగా, శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి రాధిక జైస్వాల్ నేరం రుజువైనట్లు నిర్ధారించి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు.పోక్సో కేసుల్లో సమర్థవంతమైన దర్యాప్తు, వేగవంతమైన విచారణతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. నేరం చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్, కోర్టు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## దేశాన్ని అస్థిరపరిచే కుట్రలు- బీజేపీ నేత ప్రతాప రామకృష్ణ



రాజన్న సిరిసిల్ల, జులై 27:(నేటినిజం ప్రతినిధి): దేశంలో అస్థిరత సృష్టించేందుకు విచ్ఛిన్నకర శక్తులు కుట్రలు చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రతాప రామకృష్ణ ఆరోపించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ నీట్ లీకేజీ అంశాన్ని అడ్డుపెట్టుకుని కొందరు రాజకీయ లబ్ధి కోసం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని ఆరోపించారు. దేశంలో శాంతి, సుస్థిరత మోదీ పాలన వల్లే సాధ్యమైందన్నారు. నీట్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కాంగ్రెస్ రాజకీయ అంశంగా మార్చుకోవడాన్ని తప్పుబట్టారు. ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగానే కేంద్రం నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు రేగుల మల్లికార్జున్, బండ మల్లేశం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యను ఉరివేసి చంపిన భర్త..

న్యూఢిల్లీ, జులై 28: కర్ణాటకలో దారుణం జరిగింది. తన భార్య మీద అనుమానంతో ఆమెను ఉరివేసి చంపేశాడు. అంతేకాదు.. తన భార్య చనిపోతుండగా చూడాలంటూ ఆమె తల్లిదండ్రులకు వీడియో కాల్ కూడా చేశాడు. ఈ ఘటన కర్ణాటక, బంగళ్‌కోట్ జిల్లాలో సోమవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భాగ్యశ్రీ జిగలూరు అనే మహిళకు, ప్రవీణ్ అనే వ్యక్తికి కొంతకాలం క్రితం పెళ్లి జరిగింది. అయితే, పెళ్లైనప్పటి నుంచి అతడికి భార్యపై అనుమానం ఉండేది. తన భార్యకు మరొకరితో వివాహేతర సంబంధం ఉందని భావించేవాడు.

దీంతో అనేకసార్లు భార్యాభర్తల మధ్య ఈ అంశంపై విబేధాలు తలెత్తాయి. ప్రవీణ్ ఎప్పుడూ తన భార్యను తిట్టడం, దాడి చేయడం చేసేవాడు. దీంతో ఆమె నిత్యం పుట్టింటికి వెళ్లేది. అలా, ఇటీవల కూడా పుట్టింటికి వెళ్లింది. అయితే, తాజాగా ప్రవీణ్ భార్య పుట్టింటికి వెళ్లి ఆమె తల్లిదండ్రులకు నచ్చజెప్పాడు. ఇకపై భార్యపై దాడి చేయబోనని, ఆమెను బాగా చూసుకుంటానని, కలిసుంటామని హామీ ఇచ్చాడు. అతడి మాటలు నమ్మిన భాగ్యశ్రీ కుటుంబ సభ్యులు ఆమెను అతడితో పంపించేందుకు అంగీకరించారు. దీంతో సోమవారం ఉదయమే భాగ్యశ్రీ తన భర్త వద్దకు వెళ్లింది. అయితే, అదే రోజు రాత్రి భార్యపై కర్రతో దాడి చేశాడు. అనంతరం ఆమెను ఒక దుప్పటితో ఉరివేశాడు. అంతేకాదు.. భాగ్యశ్రీ ప్రాణం పోతూ గిలగిలా కొట్టుకుంటుండగా, ఆమె తల్లిదండ్రులకు వీడియో కాల్ చేశాడు.వారి కూతురు ప్రాణం పోతూ విలవిలలాడటం చూడాలంటూ చెప్పాడు. ఆమె మంణించిన తర్వాత కూడా ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాల్ని వారి బంధువలు, స్నేహితులకు షేర్ చేశాడు. ఘటనపై భాగ్యశ్రీ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అరెస్టు చేశారు. భాగ్యశ్రీ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలి

### –అధికారులకు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలు



రాజన్న సిరిసిల్ల, జులై 27:(నేటినిజం ప్రతినిధి): ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, జలసిరి పనులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, సీజనల్ వ్యాధులపై మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.వరికి బదులుగా కందులు, పెసర్లు, మినుములు, మొక్కజొన్న, ఆముదం, నువ్వులు, ఆయిల్‌పామ్ వంటి పంటలను ప్రోత్సహించాలని సూచించారు. విత్తన మేళాల్లో అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.వర్షపు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోరు రీచార్జ్ పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు రోజువారీ లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతు గ్రామ సభలకు మండల ప్రత్యేక అధికారులు హాజరై ప్రత్యామ్నాయ పంటలు, భూగర్భ జలాల పరిరక్షణ, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## కిడ్స్ కాన్వెంట్‌లో ఘనంగా బోనాల వేడుకలు




రాజన్న సిరిసిల్ల, జులై 27:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్‌లో ఆషాఢ మాసం సందర్భంగా బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు దైవభక్తిని పెంపొందించే ఉద్దేశంతో విద్యార్థులు అమ్మవారి వేషధారణలో పాల్గొన్నారు. వివిధ తరగతుల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరాల దేవేందర్, డైరెక్టర్ ఫసివుల్లా, ప్రిన్సిపాల్ దరక్షణ్ వస్ఫియ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, విలువలు, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు.కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, సిబ్బంది, సహకరించిన తల్లిదండ్రులు, పాల్గొన్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## హైదరాబాద్ కాచిగూడలో ప్రమాదం.. మహిళ మృతి

హైదరాబాద్, జులై 28: కాచిగూడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో స్కూటీ అదుపుతప్పి బస్సు కిందపడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మహిళ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతురాలి వివరాలు, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## సాగర్ నీటితో చెరువులు నింపాలి

### –మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



నల్గొండ, జులై 28:సాగర్ నీరు ఖమ్మం జిల్లాకు తరలిపోతున్నా జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చోద్యం చూస్తున్నారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. మంగళవారం అనంతగిరి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు ధ్యేయంగా స్వరాష్ట్ర సాధన జరిగిందని, సొంత రాష్ట్రంలో కూడా జిల్లాకు మొండి చేయి చూపి పాలేరుకు జలాలు తరలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తమ్ దంపతులకు రైతుల గోస కనిపించడం లేదన్నారు.

గతంలో కూడా జిల్లాలోని కాల్వ తూములను సీజ్ చేసి ఖమ్మం జిల్లాలకు నీటిని తరలించుకుపోయారని, తర్వాత వరద నీటితో తూముల్లో నీరు పారక కాల్వలకు గండ్లు, చెరువులు తెగిపోయి గ్రామాలు ముంపునకు గురైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

నీళ్ల శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్ కండ్లకు పక్కా జిల్లాకు నీళ్లు పోతుంటే కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్ గాలి మోటర్లలో తిరుగుతూ ఉపయోగం లేని లిఫ్టులపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు.

ఉత్తమ్ దంపతులకు కాంట్రాక్ట్స్ పై ఉన్న శ్రద్ధ రైతులపై లేదన్నారు. వారం రోజుల్లో సాగర్ నీటితో కోదాడ నియోజకవర్గంలోని చెరువులు నింపకపోతే రైతుల పక్షాన నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్లా భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస నాయక్, పందిరి వీరయ్య, అఫ్జల్, వెంకటేశ్వర్లు, సైదులు, శ్రీకాంత్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


## కోడిగుడ్ల నిల్వపై డీఈవో ఫైర్!



నల్గొండ, జులై 28: ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

విద్యార్థుల రోజువారీ సగటు హాజరుకు మించి కోడిగుడ్లను అధికంగా ఇండెంట్ చేసి తెప్పించడమే కాకుండా, వాటినే సుమారు నెల రోజుల పాటు నిల్వ ఉంచి విద్యార్థులకు వడ్డిస్తున్నట్లు డీఈవో పరిశీలనలో తేలింది. ఈ వ్యవహారంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యుడైన ప్రధానోపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు జారీ చేస్తూ, తక్షణమే పూర్తి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.అనంతరం ఆయన 9వ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారి అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రోజువారీ విద్యార్థుల సగటు హాజరును బట్టి మాత్రమే కోడిగుడ్లు, చిక్కీలకు ఇండెంట్ పంపాలని డీఈవో ఆదేశించారు.




Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar,Hyderabad-500020. Telangana.
'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.